




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


## ప్రభాకర్ రావుకు అమెరికా షాక్





మంగళవారం 27 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 66 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# కోవిడ్‌పై నిరంతర నిఘా

**సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు**
**అవసరమైతే కేంద్ర వైద్య సంస్థల సహకారం తీసుకోవాలని నిర్ణయం**
**కొవిడ్ జీనోమ్ సీక్వెన్సీకి నమూనాలు**
**ప్రతి జిల్లాకూ ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు**
**సీసీఎంబీ, ఐసీఎంఆర్, సీడీఎఫ్‌డీ, ఎయిమ్స్ డైరెక్టర్లతో మంత్రి దామోదర భేటీ**
**కొవిడ్‌తో ప్రస్తుతానికి ప్రమాదమేమీ లేదు**
**ప్రజల్లో ఇప్పటికే ఇమ్యూనిటీ: నిపుణులు**



**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్):** కొవిడ్‌పై నిరంతరం నిఘా కొనసాగించాలని, ప్రజలకు ఈ అంశంపై నిపుణులు అవగాహన కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సీజనల్ వ్యాధుల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ వైద్యసంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొవిడ్ కేసులు, సీజనల్ వ్యా?ధుల కట్టడికి ముందస్తు ప్రణాళికల్లో భాగంగా

## దేశంలో వెయ్యికి చేరిన కరోనా కేసులు



**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్):** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో మళ్లీ వెలుగులోకి వస్తున్న కోవిడ్ కేసులు ఇప్పుడు ఇండియాలో కూడా మొదలయ్యాయి. ఒకటి కాదు రెండు కాదు, తాజా సమాచారం (మే 26, 2025) ప్రకారం దేశంలో వెయ్యికిపై కరోనా కేసులు నమోదైనట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కేరళ


## ఉగ్రవాదం అంతానికి పాక్ ప్రజలు ముందుకు రావాలి

**లేదంటే మా సైన్యం ఆగ్రహానికి గురికాక తప్పదు..**
**ఉగ్ర దాడి జరిగితే మోదీ మౌనంగా ఉంటాడా?**
**మా చెల్లెళ్ల బొట్టు చెరిపేవారిని అంతమొందించి తీరతాం: మోదీ**



దాహోద్/భుజ్, మే 26: ఉగ్రవాదం అంతానికి పాక్ ప్రజలు ముందుకు రావాలని ప్రధాని మోదీ పిలుపిచ్చారు. వారి ప్రభుత్వం, ఆర్మీ తమ స్వార్థం కోసమే టెర్రరిజానికి మద్దతిస్తున్నాయని తెలిపారు. శాంతిమార్గం ఎంచుకోకపోతే వారు భారత సైన్యం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిలో భారత్ ముందంజలో ఉంటే.. దానిపై విద్వేషం పెంచడం.. కీడు చేయడమే పాకిస్థాన్ ఏకైక లక్ష్యంగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. పహల్గాంలో అమాయక టెర్రరిస్టులపై ఉగ్రవాదులు దాడిచేస్తే ఇండియా, మోదీ మౌనంగా ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. మన అక్కచెల్లెళ్ల నుదుట బొట్టు చెరిపే సాహసం ఎవరు చేసినా వారిని అంతం చేసి తీరతామని సభికుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు.

## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా




**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్):** విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్ పి డిసిఎల్ సి పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్ సతీమణికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు.

గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు




**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్):** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ' చట్టాన్ని గౌరవించే పౌరుడిగా.. ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, ఏసీబీ ఖచ్చితంగా సహకరిస్తాను. యూకే, యూఎస్ వెళ్లేందుకు ముందుగానే ప్లాన్ చేసుకున్నాను. కార్యక్రమాల కోసం బయలుదేరాలని ప్లాన్ చేసుకున్నాను కాబట్టి, నేను తిరిగి వచ్చిన వెంటనే ఏసీబీ విచారణకు హాజరవుతాను' అని అన్నారు.

## రాష్ట్రంలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు సబ్ కమిటీ ఆమోదం..



**5 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్!**

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్):** తెలంగాణలో ఉపాధిని కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. ఆదాయం, ఉద్యోగావకాశాలు అందించే పరిశ్రమలు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ సమావేశంలో హుండయ్ పరిశ్రమకు ఏర్పాటుకు ఆమోదం తెలిపిన సందర్భంగా ఆయన అధికారులకు ఈ ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలో ఉపాధిని కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడమే లక్ష్యంగా..

# కొవిడ్‌పై నిరంతర నిఘా

తొలిసారి కేంద్ర సంస్థల కీలక ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరి, బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ అభిషేక్ అరోరా, సెంటర్ ఫర్ డీఎన్ఏ, ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ డైరెక్టర్ ఉల్లాస్ కొల్తూర్ సీతారాం, ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ శాస్త్రవేత్త సుదీప్ ఘోష్ హాజరయ్యారు. నిపుణులంతా భారత్ సహా ఇతర దేశాల్లో ఉన్న పరిస్థితులను మంత్రికి వివరించారు. ఇప్పటివరకు ఉన్న సమాచారం, పరిశోధనల ప్రకారం కొవిడ్‌తో ప్రస్తుతానికైతే ప్రమాదమేమీ లేదన్నారు. వివిధ దేశాల్లో అక్కడక్కడా కేసులు పెరుగుతున్నా.. ఆస్పత్రిలో చేరికలు లేవని తెలిపారు. మన రాష్ట్రంలో, దేశంలో ప్రజల్లో ఇప్పటికే హెర్డ్ ఇమ్యునిటీ వచ్చినందున.. పెద్దగా కంగారు పడాల్సిన అవసరం లేదని నిపుణులు వివరించారు. పరిస్థితి సాధారణంగా ఉన్నందునే కేంద్ర ఆరోగ్యశాఖ కూడా ఇప్పటివరకూ ఎటువంటి అడ్వైజరీ, గైడ్‌లైన్స్ విడుదల చేయలేదని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ అభిషేక్ అరోరా చెప్పారు.

జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం నమూనాలు..

కొవిడ్ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం నమూనాలు పంపించాలని సీసీఎంబీ, సీడీఎఫడీ డైరెక్టర్లు విజ్ఞప్తి చేయగా.. మంత్రి దామోదర సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు సీసీఎంబీ, సీడీఎఫడీ, బీబీనగర్ ఎయిమ్స్, నిమ్స్ తదితర సంస్థలతో కలిసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి జిల్లాలోనూ ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, మునిసిపల్, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి గ్రామంలో, పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డెంగీ, మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలను అప్రమత్తం చేయాలని, ఆరోగ్య శాఖ నుంచి బృందాలను పంపించి అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు మొదలయ్యాయని, సీజనల్ వ్యాధులతో ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున.. అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఎప్పటికప్పుడు నీటి నమూనాల పరీక్షలు..

రాష్ట్రంలో వాటర్‌బోర్న్ (డయేరియా, టైఫాయిడ్), వెక్టార్ బోర్న్ (డెంగీ, మలేరియా) జబ్బుల నివారణ, నియంత్రణకు సూచనలు ఇవ్వాలని నిపుణులను మంత్రి దామోదర కోరారు. వెక్టార్‌బోర్న్ వ్యాధుల నియంత్రణ కోసం ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించి నివేదికలు అందించాలన్నారు. ఇందుకు సీసీఎంబీ, సీడీఎఫడీ డైరెక్టర్లు సానుకూలంగా స్పందించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నీటి నమూనాలను సేకరించి సీసీఎంబీ, సీడీఎఫడీ తదితర ల్యాబ్‌లకు పంపించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు ఆస్పత్రుల్లో పాముకాటు, తేలుకాటు ఔషధాలు, ఇంజక్షన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఆరోగ్యశాఖ కార్యదర్శి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ప్రజారోగ్య సంచాలకులు రవిందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం అంతానికి పాక్ ప్రజలు ముందుకు రావాలి

రెండ్రోజుల పర్యటన నిమిత్తం గుజరాత్ వచ్చిన ఆయన తొలిరోజు సోమవారం వడోదరాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు కూడా దీనికి హాజరయ్యారు. అనంతరం దాహొద్, భుజ్‌లో జరిగిన బహిరంగ సభల్లో ప్రధాని మాట్లాడారు. టెర్రరిజాన్ని పాక్ టూరిజంగా భావిస్తోందన్నారు. ఇది ప్రపంచానికే ప్రమాదమని చెప్పారు. 'పాక్ ప్రజలను ఒకటి అడుగదలచుకున్నాను. ఇన్నేళ్లలో మీరు ఏం సాధించారు? ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినవారు మీ జీవితాలను నాశనం చేశారు. ఉగ్రవాదం మీ ప్రభుత్వానికి, సైన్యానికి సంపాదన మార్గం. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి మీరే ముందుకు రావాలి' అన్నారు. ఇదిలా ఉండగా, భారతీయ పండుగల సందర్భంగా విదేశాల్లో తయారైన టపాసులు, గణేశ ప్రతిమలు కొనడంపై ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి దిగుమతి వస్తువులను కొనడం ఆపాలని మీరు యోచించరా అని ప్రజలను ప్రశ్నించారు. దేశ ప్రగతి కోసం దేశీయంగా తయారయ్యేవాటినే కొంటామని అందరూ సంకల్పం తీసుకోవాలని పిలుపిచ్చారు. దాహొసలో రూ.24 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.

మహిళా సాధికారతకు మోదీ ఎంతో చేశారు: సోఫియా సోదరి

ఎయిర్‌పోర్టు నుంచి వైమానిక దళ కేంద్రం వరకు కిలోమీటరు వరకు మోదీ రోడ్‌షో సాగింది. కల్నల్ సోఫియా ఖురేషీ స్వస్థలం వడోదరా అన్న సంగతి తెలిసిందే. రోడ్‌షోకు ఆమె తల్లిదండ్రులు, కవల సోదరి షైనా ఖురేషీ, సోదరుడు మొహమ్మద్ సంజయ్ ఖురేషీ కూడా హాజరయ్యారు. షైనా ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానిని కలవడం సంతోషంగా ఉందన్నారు. మహిళల సాధికారతకు ఆయన ఎంతో చేశారని కొనియాడారు.

దేశంలో తొలి 'బాహుబలి' విద్యుత్ ఇంజన్‌కు పచ్చజెండా

సీమెన్స్ కంపెనీ నిర్మించిన దేశంలోనే అత్యంత శక్తివంతమైన 9000 హార్స్‌పవర్ విద్యుత్ రైలు ఇంజన్‌ను మోదీ సోమవారం ప్రారంభించారు. దేశంలో రైల్వే ద్వారా వస్తు రవాణాను ప్రస్తుతం ఉన్న 27% నుంచి 45 శాతానికి పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఇది కీలకంగా నిలుస్తుంది. దేశంలో ఇంత భారీ సామర్థ్యం గల విద్యుత్ లోకోమోటివ్‌ను తయారుచేయడం ఇదే ప్రథమం. రైల్వే శాఖ నుంచి ఇలాంటి 1200 లోకోమోటివ్‌ల డిజైన్, తయారీ, నిర్వహణకు సంబంధించి లభించిన ఆర్డర్‌కు అనుగుణంగా దహోద్‌లోని ఫ్యాక్టరీలో సీమెన్స్ దీన్ని నిర్మించింది. గంటకి 120 కిటోమీటర్ల వేగంతో 5800 టన్నుల బరువును సునాయాసంగా తరలించగల సామర్థ్యం ఈ ఇంజన్‌కు ఉంది.

## రాష్ట్రంలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు

# సబ్ కమిటీ ఆమోదం..

ఇన్వెస్ట్మెంట్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రతీవారమూ ప్రత్యేక కసరత్తు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రతి శనివారం ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. పరిశ్రమల ద్వారా వచ్చిన పెట్టుబడులు రాష్ట్ర యువతకు ఉపాధిని, ప్రభుత్వానికి ఆదాయాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇప్పటికే చేసుకున్న ఎంవోయూల అమలు, కొత్త పరిశ్రమల స్థాపనపై విస్తృతంగా చర్చ జరిగింది.

అనుబంధ పరిశ్రమలపై దృష్టి అవసరం..

ఈ సమావేశం సందర్భంగా తెలంగాణలో ఉపాధిని కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ప్రధాన పరిశ్రమ స్థాపనతో అనుబంధంగా మరిన్ని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వస్తాయని%ొ% వాటిపై దృష్టిపెట్టి వేగంగా ఆచరణలోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఇవి రాష్ట్రానికి ఉపాధి, ఆదాయంతో పాటు వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగిస్తాయని ఆయన వివరించారు. ఆదాయం, ఉద్యోగావకాశాలు అందించే పరిశ్రమలు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

హుండయ్ పరిశ్రమకు సబ్ కమిటీ ఆమోదం..

ఈ సమావేశంలో జహీరాబాద్ నిమ్జ్ ప్రాంతంలో హుండయ్ గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ స్థాపనకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కేంద్రం 675 ఎకరాల్లో, రూ.8528 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటుకానుంది. దీనివల్ల 4276 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు హుండయ్ ప్రతినిధులు కమిటీకి వివరించారు.

అధునాతన సదుపాయాలతో రీసెర్చ్ సెంటర్..

జహీరాబాద్ నిమ్జ్ ప్రాంతంలో ఈ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. హుండయ్ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ లైన్, ప్రోటోటైపింగ్ వంటి ఆధునిక వ్యవస్థలు ఏర్పాటు కానున్నాయి. ఈ కేంద్రం ద్వారా రాష్ట్రానికి టెక్నాలజీ ట్రాన్స్ఫర్‌తో పాటు సాంకేతిక నైపుణ్యాలు కలుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన కలెక్టర్

**నిజామాబాద్, మే 26: (అక్షరం న్యూస్)**

భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్స్డ్ సర్వేయర్లకు సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన 300 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన 5, 7, 8 సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్స్డ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్స్డ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్స్డ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్స్డ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్స్డ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇన్స్పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏసీబీ నోటీసులు

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై హరీష్ రావు స్పందిస్తూ.. ' ఇవి రేవంత్ రెడ్డి అభద్రతా భావంతో చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు. తప్పుడు కేసులు కోర్టులో నిలబడవు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేవు. మేము కేటీఆర్‌కు మద్దతుగా ఉంటాం. సత్యమేవ జయతే' అని అన్నారు.

కల్వకుంట్ల కవిత స్పందిస్తూ.. ' తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటిల రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు జారీ చేసినట్లు స్పష్టమవుతోంది. మా పార్టీ నాయకులకు వరుస నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉన్నట్లు తేటతెల్లమైంది. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా తట్టుకొని నిలబడ్డ చరిత్ర కేసీఆర్ సైనికులది' అని అన్నారు.

కాగా, ఫార్ములా ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ గతంలో ఈసీఐఆర్‌ను నమోదు చేసింది. ఆయన్ను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ఈ కార్ రేసు నిర్వాహణకు సంబంధించి రూ.55 కోట్లు బదిలీ చేసే సమయంలో నిబంధనలు ఎందుకు పాటించలేదనే అంశంపై కేటీఆర్‌ను ఈడీ ప్రశ్నించింది. అలాగే కేబినెట్, ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా మళ్లిస్తారని ప్రశ్నించింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనపైన కూడా ఈడీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు.

## ప్రభాకర్ రావుకు అమెరికా షాక్

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ తన క్రిమినల్ మైండ్ కు పదును పెడుతున్న సంగతి విదితమే. ఈ మేరకు ఆయన గత సంవత్సరం నవంబర్ 29న తనపై రాజకీయ కక్షతోనే తెలంగాణ ప్రభుత్వం కేసు పెట్టిందని.. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికా ప్రభుత్వానికి పిటిషన్ అందజేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయన ఇచ్చిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన అక్కడి ప్రభుత్వం ప్రభాకర్ రావును అభ్యర్థనను తోసిపుచ్చింది. తమ దేశంలో ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించబోమని తేల్చి చెప్పింది.

20న నాంపల్లి కోర్టులో హాజరుకావాల్సి ఉంది

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు వచ్చే నెల 20న విచారణకు నాంపల్లి కోర్టు లో హాజరు కావాల్సి ఉంది. ఒకవేళ ఆయన కోర్టుకు హాజరు కాని పక్షంలో ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశాలు ఉన్నాయి. కాగా, ప్రభాకర్ రావును స్వదేశానికి రప్పించడంలో ఇప్పటికే కీలక అడుగు పడింది. ఇంటర్‌పోల్ గత మార్చి 10న జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుల అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ముమ్మరం చేసింది. అయితే, ప్రభాకర్ రావును భారత్‌కు పంపించేందుకు యూఎస్ హెూమ్‌ల్యాండ్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ సంస్థ పూర్తి బాధ్యతలు తీసుకున్నట్లుగా సమాచారం.

## . విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.

కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్ పి డిసిఎల్ సి ఎండి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి మే 26. జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభవుతున్నందున రైతులు విత్తనాలు నాటేందుకు సమాయత్తం అవుతుంటారని, పొరపాటున నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు.

అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు, ప్యాకింగ్ చేయని, లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలోని అన్ని విత్తనాలు అమ్మే షాపులు, డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు చాలా ఖరీదైనవి ఉండటం వల్ల నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్ లో గాని రైతులకు బ్రోకర్ల ద్వారా అమ్మే ప్రమాదం ఉందన్నారు.
హ్యాషన్ హౌస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు డీలర్ షాపులను తనిఖీ చేసి సీడ్ ప్యాకెట్ లను తనిఖీ చేయాలని, ప్యాకెట్ పై జి.ఈ.ఎ.సి రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని జి. ఈ. ఎ.సి నెంబర్ లేకున్నా, లూజ్ విత్తనాలు అమ్మకానికి పెట్టిన వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ కలిగిన డీలర్లు మాత్రమే విత్తనాలు అమ్మాలని ఇతరులు విత్తనాలు అమ్మడానికి వీలు లేదన్నారు. లైసెన్స్ లేని వారు విత్తనాలు అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా సీడ్ యాక్టు 1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈ. పి యాక్టు 1986 ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

జిల్లాలో రైతులు వరి పంట మాత్రమే కాకుండా ఇతర వాణిజ్య పంటల సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు దొడ్డు రకం కాకుండా సన్న రకం మాత్రమే సాగు చెస్ విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నకిలీ విత్తనాల పై అవగాహన కల్పించడమే కాకుండా పంట రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఏ.డి. ఎ చంద్ర శేఖర్, మున్నా, సి. ఐ లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న ప్రణవ్....

**కరీంనగర్ మే 26 (అక్షరం న్యూస్)**



గోదావరి,ప్రాణహిత,సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాల్లో భాగంగా చివరి రోజున మంత్రి శ్రీధర్ బాబు,విప్ అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,గండ్ర సత్యనారాయణ,మదన్ మోహన్ రావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు,దేవదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామ్ అయ్యర్ తో కలిసి సరస్వతి పుష్కరాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం పుణ్యస్నానమాచరించి సాయంత్రం నిర్వహించే మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.12 ఏళ్ల ఒక్కసారి వచ్చే సరస్వతి పుష్కరాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని,ఈ సారి ప్రభుత్వం తరపున పుష్కరాలకు సమృద్ధిగా నిధులు కేటాయించామని,తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలనుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకొని పుష్కరాలను విజయవంతం చేశామని అన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు సార్..

**సిఎం ని తీసుకొని మీరు మా గృహ ప్రవేశానికి రావాలి.. -లబ్ధిదారులు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖాముఖి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

"ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం.
పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది. స్లాబ్ వేసుకున్నాం. నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్‌ను తీసుకొని మీరు రావాలి సార్.. మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం.. రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తున్నారు.. ఆ బియ్యంతో భోజనం పెడతాం." "ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం"..

సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్ధిదారులు వ్యక్తం చేసిన మనోగతం..

ఉమ -ఖమ్మం జిల్లా:
ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.. చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్, గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు. స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.

లక్ష్మి- కొడంగల్ బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం:
ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి సార్ ఇల్లిచారు. మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ. 2 లక్షలు వచ్చినయ్. రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా, సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్..

సుభావతి - నిర్మల్ జిల్లా:
కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు. ఆడపిల్లను లా చదివిస్తున్నా. మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

లబ్దిదారులే నిర్మాణకర్తలు

ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని



పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్, 895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.

గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ధికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు. ఒక్క రోజు కూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తామన్నారు.


రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు.

గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్దిదారులకు అందజేశామన్నారు.

గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు. స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు.

ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు

# ఐ.ఎల్.పీ.ఏ సభ్యత్వాన్ని స్వీకరించిన జిల్లా న్యాయవాది యెర్రా కామేష్.




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 26/అక్షరం న్యూస్ - :**
ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) సభ్యత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది యెర్రా కామేష్ మరియు న్యాయవాది పగిడిపల్లి శ్రీకాంత్ లు సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ నందు ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ చేతుల మీదుగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈసంధర్భంగా యెర్రా కామేష్ మాట్లాడుతూ ఐ.ఎల్.పీ.ఏ వంటి రాజ్యాంగపరమైన విలువలకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలో సభ్యత్వం పొందడం గర్వకారణమని, మహాత్మా జ్యోతిరావ్ పూలే,డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు మన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, వారు ప్రతిపాదించిన సమానత్వం, స్త్రీ,పురుష సమానహక్కులు,నిరుపేదలకు న్యాయానుకూల అవకాశాలు ఇవన్నీ నేడు మరింత అవసరమైన అంశాలని.ఈసిద్ధాంతాల ఆధారంగా న్యాయ సేవలను ప్రజల దాకా తీసుకెళ్లేందుకు,అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించే దిశగా పని చేయడానికి ఐ.ఎల్.పీ.ఏ వేదికగా కృషి చేస్తామని తెలియజేశారు.జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ వారిని అభినందిస్తూ,ఐ.ఎల్.పీ.ఏ సంస్థలో నూతనంగా చేరిన న్యాయవాదులు సమాజసేవ పట్ల ఉన్న నిబద్ధత అభినందనీయమన్నారు.పూలే%-%అంబేద్కర్ మార్గదర్శకత్వంలో సమానత్వం కోసం నిరంతరంగా పోరాడే ఈసంస్థలో వారి భాగస్వామ్యం ఎంతో శక్తినిచ్చే అంశమన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది మారపాక రమేష్ కుమార్, సభ్యత్వ ఇంచార్జ్ సాధిక్ పాషా, న్యాయవాదులు అంబటి రమేష్,మహిళా న్యాయవాది సరిత,వడ్లకొండ హరిప్రసాద్,కనకం చిన్ని కృష్ణ,ధరావత్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

**తలసేమియా చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించి రికా ర్డు సృష్టించిన కామారెడ్డి జిల్లా**

**రెండు సంవత్సరాల కాలవ్యవధిలోనే 3 వే ల యూనిట్ల రక్తం సేకరణ**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 26/అక్షరం న్యూస్:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆది త్య హాస్పిటల్ వారి సహకారంతో కామారె డ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వై శ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ లయన్స్ క్లబ్ ఆఫ్ వి వేకానంద సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మ న్ డాక్టర్ బాలులైన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు చిలువేరు మారుతికామారెడ్డి ర క్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అ హ్మద్ తెలిపారుఈ సందర్భంగా డాక్టర్ బా లు మాట్లాడుతూ దేశంలోనే తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రెండు సంవత్సరా ల వ్యవధిలోనే అత్యధికంగా3 వేల యూని ట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కామారెడ్డి ర క్తదాతల సమూహానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కే దక్కిందని అన్నారుఉమ్మడి ని జామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారు లు తలసేమియా వ్యాధితో బాధపడుతు న్నారనివారికి జీవితాంతం 15 రోజులకు ఒ కసారి ఒక యూనిట్ రక్తం అవసరం ఉం టుందనివారి ప్రాణాలను కాపాడాల్సిన బా ధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి పైన ఉం దని అన్నారునిస్వార్ధ సేవకులు రక్తదాతల ని రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు ఈ సందర్భంగారక్తదాన శిబిరాని కి సహకరించిన చిలువేరి మారుతికి తలసే మియా సికిల్ సెల్ సొసైటీకి పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.73 యూనిట్ల రక్తాన్ని సేకరించిన సందర్భంగా దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల



సీఈఓ జైపాల్ రెడ్డి కా మారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్య దర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఉపాధ్య క్షులు పర్శ వెంకటరమణఎర్రం చంద్రశేఖర్ గంప ప్రసాద్ వేదప్రకాష్ ఉప్పలహరిధర్ కుంభాల లక్ష్మణ్ యాదవ్ నవీన్ తదితరు లు పాల్గొన్నారు

# ఎల్లమ్మ తల్లి ఆలయానికి రహదారి అడ్డు!?

**కాలినడకన భక్తులకు తప్పని తిప్పలు.**

**ప్రధాన రహదారికి ఇరువైపుల మరమ్మత్తులు.**





**హుస్నాబాద్/సిద్దిపేట మే 26(అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ, మహిమగల దేవత రేణుక ఎల్లమ్మ తల్లి. కోరిన మొక్కలు తీర్చే కల్పవల్లి. శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శించుకోవడానికి తండోపతండాలుగా ప్రజలు దూర ప్రాంతాల నుండి అమ్మవారి ఆశీస్సుల కోసం వస్తుంటారు.వైశాఖ పౌర్ణమి నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి.మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలకు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. అధికారులు మరియు ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.కానీ దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మరియు కాలినడకన వచ్చే భక్తులకు ప్రధాన రహదారి శాపంగా మారింది. పట్టణంలోని ప్రజలకు, భక్తులకు ఎల్లమ్మ తల్లి ఆలయానికి రావాలంటే రెండు కిలోమీటర్ల మేర వరకు తిరిగి రావాల్సి వస్తుంది. ఒకపక్క జాతీయ రహదారి పనులు ఆలస్యం అయినప్పటికీ, మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎల్లమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులకు ఇరువైపులా డ్రైనేజీ మరమ్మత్తులు చేపట్టడంతో ప్రధాన రహదారి మరమతుల్లో ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తులు, వాహనదారులు కొంత నిరాశ చెందుతున్నారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆధార్-ఈ సంతకం..

**నేటి నుండి ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ప్రారంభం**

**త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు..**

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే/ 26 (అక్షరంన్యూస్)**
అవినీతి రహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగావచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించడం జరిగింది. సోమవారం సచివాలయంలో స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ఐజీ తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై సమీక్షించడం జరిగింది.స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నాం. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించడం జరిగింది. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# తండ్రిని హత్య చేసిన తనయుడి అరెస్టు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 26/అక్షరం న్యూస్:తండ్రిని హత్య చేసిన ఘటనలో కు మారుడు దేవ్ సోత్ ప్రకాష్ ను సోమవారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిం చినట్లు ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ తె లిపారుఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేష న్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోఆయన వివరాలను వెల్లడించారురెండు రోజుల క్రితం లింగంపేట్ మండలంలోని అ య్యపల్లి తండాలో గొడ్డలితో ప్రకాష్ తండ్రి ని హత్య చేసినట్లు తెలిపారు అయ్యపల్లి తండాకు చెందిన దేవసోత్ ఫకీరాకు పంగీ తో వివాహం జరిగిందనిఫకీరాకు భార్యా పి ల్లలు ఉండగా రెండో పెళ్ళి చేసుకోవడానికి సిద్ధమైనట్లు తెలిపారు.తండ్రి రెండో వివా హం చేసుకుంటాఅనడంతో కుమారుడు ప్ర కాష్ కోపోద్రికుడై పక్కనే ఉన్న గొడ్డలితో తండ్రిని మెడ వెనుక భాగంలో నరకడంతో మృతి చెందినట్లు తెలిపారు మృతుడి సో దరుడిఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి నిందితుడినిఅదుపులోకి తీసుకొని రి మాం డ్ తరలించినట్లు ఆయన పేర్కొన్నారు

# దాసరి శోభారాణి కి ఘన నివాళి అర్పించిన.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ ఆంధ్రప్రభ రిపోర్టర్ మల్లారం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు సతీమణి దాసరి శోభారాణి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లవరంలోని వారి స్వగృహమునకు వెళ్లి శోభారాణి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బొడ్డు వెంకటేశ్వరావు, కిరణ్ కటికి, కాపా మహేష్, అంజయ్య భూక్య, జమాల్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

**శోభరానికి నివాళులర్పించిన జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు..**



ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి 47 గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు సోమవారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలోని నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**వైరా జర్నలిస్టులు నివాళి..**

వైరా సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడా సూర్యప్రసాద్, తాండ్ర రమేష్, కొత్తా వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, సుతకాని ప్రేమ్ చందు, పులి కృష్ణార్జునరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, అక్కి శెట్టి రవితేజ , గొల్లమందల విజయ్ తదితరులు నివాళులు అర్పించారు.
తల్లాడ జర్నలిస్టులు..
తల్లాడ సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ, దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, మోదుగు జయరాజ్, షేక్ మెహరాజ్, నారపోగు ప్రసాద్, సురేష్, జి నరసింహారావు, ప్రేమ్ కుమార్, ఇస్రాయేలు,
జి శ్రీనివాసరావు, చలపతి గౌడ్, తదితరులు నివాళులు అర్పించారు.
తల్లాడ నాయకులు..
కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుదాకర్, గోపిశెట్టి వెంకటేశ్వరరావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, ఆపతి రామారావు, దుగ్గిదేవర వెంకట్ లాల్, కటికి కిరణ్ కుమార్, కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి,. దిరిశాల నరసింహారావు, దీవెల కృష్ణయ్య, దగ్గులా రఘుపతి రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, షేక్ లాల్ మియా, డి. శ్రీనివాసరావు తదితరులు నివారణ అర్పించారు. తల్లాడ మండలానికి చెందిన వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తదితరులు ఆమెకు కడసారి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## శత్రువు దేశాన్ని వణుకు పుట్టించిన దేశ సైనికులు : మాజీ ఎంపీ బిబి పాటిల్

**మద్నూర్ / మే 26 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండల కేంద్రంలో దేశ సైనికులకు మద్దతుగా, వారి యొక్క త్యాగ ఫాలానికి స్ఫూర్తిగా జాతీయ జెండా ర్యాలీ భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. జాతీయ జెండా ర్యాలీ కార్యక్రమం లో జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే లు సౌదగర్ గంగారాం, అరుణ తార పాల్గొన్నారు. రథం గల్లీ శ్రీ గణేష్ మందిరం నుండి ప్రారంభం గాంధీ చౌక్ గుండా పాత బస్టాండ్ వరకు గ్రామ యువత జాతీయ జెండా ప్రతి ఒక్కరు పట్టుకొని దేశ సైనికులకు మేము అండగా ఉంటామని, వారి యొక్క త్యాగలను ఎప్పటికి మర్చిపోము అనీ తెలియజేశారు. శత్రువు దేశం ఎన్ని కుతంత్రాలు చేసిన వారి యొక్క పప్పులు భారత మాత బిడ్డ మరియు దేశ సైనికుల ముందర ఉడకవ్ అనీ తెలిపారు. ర్యాలీ మాజీ ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ పహల్గం లో అమాయక ప్రజలను చంపి భారత దేశానికి ఒక మచ్చ కలుగే విధంగా ఉగ్రవాదులు కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. భారత దేశ ప్రధాని అన్ని వర్గాల యొక్క మద్దతుతో ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్ పై ఆపరేషన్ సిందూర్ ద్వారా వారి యొక్క దేశంలో ఉగ్ర ముఖలను వారి యొక్క స్తవరాలను పూర్తి స్థాయిగా నాశనం చేసి వారి యొక్క ఆర్థిక పరిస్థిని విచ్చిన్నం చేసిన విషయాన్నీ తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ లో విజయాన్ని అందించిన సైనికులకు ప్రత్యక ధన్యవాదములు తెలుపుతూ, మరి కొందరు మన సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి పాటించడం జరిగింది. తీరంగా ర్యాలీలో భారీగా గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.




## గిరిజనులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం మే 26 (అక్షరం న్యూస్)**

ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, గురుకులం కళాశాల, పాఠశాలల్లో సీట్ల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, సిఆర్టి ఉద్యోగాల కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోరు బావులు తవ్వించుటకు అనుమతి కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఖమ్మం మండలం సింగారం గ్రామానికి చెందినవెంకటేశ్వర్లు సిఆర్టి ఉద్యోగం కొరకు, కామేపల్లి మండలం గోవిందరాల గ్రామానికి చెందిన మంగీలాల్ గురుకులంలో సీటు ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం మూర్తులతండకి చెందిన లక్ష్మయ్య తమ పొలంలో బోరు బావి తవ్వించుకోవడానికి అనుమతి కొరకు,పెనుబల్లి మండలం గట్టిగూడెంకు చెందిన నాగేశ్వరరావు కరెంటు బోరు మోటారు ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం దండ గుండాల గ్రామానికి చెందిన సునీత అంగన్వాడి టీచర్ ఉద్యోగం కొరకు, జూలూరుపాడు మండలం కర్రివారి గూడెంకు చెందిన రాంబాబు ట్రైకార్ రుణాల కొరకు, అశ్వరావుపేట మండలం



అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కృష్ణ మంచినీరు, రోడ్లు, కరెంటు ఏర్పాట్ల కొరకు,పాల్వంచ మండలం పోనుకుల గ్రామానికి చెందిన వెంకటమ్మ క్రాఫ్ లోన్ ఇప్పించుట కొరకు, దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఆర్.సి.ఓ గురుకులం అరుణ కుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు,ఎస్ఓ భాస్కరన్, ఏపీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి ఎం జె సి సి సమ్మయ్య, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏసీఎంఓ రమణయ్య, డిటి ఎల్ టిఆర్ మణిధర్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ లింగా నాయక్, జేడీఎం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనసూయ ఇతర విభాగాల సిబ్బంది భద్రమ్మ, భార్గవి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణా తరగతులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం మే 26 (అక్షరం న్యూస్)**

కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్నిసోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్స్ సర్వేయర్లగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు సోమవారం నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.ప్రభుత్వ కొత్త భూ రికార్డుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులను రెండు బ్యాచులుగా విభజించి ఉదయం పూట థియరీ తరగతులు నిర్వహిస్తారని, మధ్యాహ్నం క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి సర్వేపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరైన అభ్యర్థుల విద్యా అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు సర్వేకు సంబంధించిన గొలుసులు, క్రాస్ స్టాప్, క్యాలిక్యులేటర్, స్కేల్, పెన్సిల్, నోట్ బుక్స్ తో పాటు స్టడీ మెటీరియల్ కు సంబంధించిన కిట్లను అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాల ఏడి శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ డి. శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లతో పీవో ప్రత్యేక సమావేశం

**నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు**

**అధిక ఛార్జీలు వసూలు చేసే డాక్టర్ల పై చర్యలు**

**ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయకూడదు**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**

**భద్రాచలం మే 26 (అక్షరం న్యూస్)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ టెస్టులు, స్కానింగ్, ఎక్సరేలు తీయించుకోవడానికి ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించడం వలన అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లతో టెస్టులు చేయించి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

సోమవారం సాయంత్రం ఐటిడిఏ సమావేశం మందిరంలో భద్రాచలంలోని ప్రైవేట్ డాక్టర్లతో మరియు ల్యాబ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎక్కువ శాతం నిరుపేదలైన గిరిజనులు ఏరియా ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారికి వివిధ రకాల టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు వస్తూ ఉంటారని వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లకు వివిధ రకాల టెస్టులు చేసి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు వివిధ కథనాలు వినిపిస్తున్నాయని అందుకు ప్రైవేట్ ల్యాబ్ లు నిర్వహించేవారు గిరిజనుల నుండి మినిమం ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని అలాగే వివిధ రకాల టెస్టులకు, ఐసీయూలో బెడ్ చార్జెస్, ఇతర రకాల టెస్టులకు సంబంధించిన బోర్డులు ఏ టెస్ట్ కి ఎంత చార్జీ వసూలు చేస్తారో రేట్ల ప్రకారం ల్యాబ్ ముందు డిస్ ప్లే చేయాలని, అర్హత కలిగిన ల్యాబ్ అసిస్టెంట్లు మాత్రమే వివిధ రకాల టెస్టులు నిర్వహించేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహించే డాక్టర్లు బయో మెడికల్ వేస్ట్ మెటీరియల్ ప్రతిదీ డంపింగ్ యార్డులలో వేస్తున్నారని ఇకముందు అలా జరగకుండా చూడాలని, త్వరలో గ్రామపంచాయతీ అధికారులు, వైద్య శాఖ అధికారులతో ఒక బృందాన్ని సర్వే చేయడానికి నియమిస్తున్నామని, ప్రతి ఒక్కరు బయో మెడికల్ వేస్టేజ్ ని ఇష్టం వచ్చినట్టు ఎక్కడబడితే అక్కడ వేయకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం నర్సింగ్ పూర్తిచేసిన బాలికలు జీవనోపాధి కల్పించడానికి దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అర్హత ఉన్నవారికి మీ ఆసుపత్రులలో నియమించి వారికి జీవన భృతి కల్పించాలని ముఖ్యంగా పివిటిజి గ్రామాలలో నర్సింగ్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఉన్నారని తప్పకుండా ప్రైవేట్ డాక్టర్లు వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రికి డెలివరీకి వచ్చే గర్భిణీలు కానీ పేషెంట్లు కానీ డాక్టర్లు చెప్పిందే వింటారని వారికి అర్థమయ్యే రీతిలో తగిన సూచనలు సలహాలు ఇచ్చి గర్భిణీలకు నార్మల్ డెలివరీ అయ్యేలా



చూడాలని, రోగులకు సరియైన వైద్య చికిత్సలు చేయాలని, ప్రస్తుతం భద్రాచలంలో 14 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారని, చర్ల మండలంలో అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఆర్ఎంపీలు వారి తహతకు మించి వైద్యం చేయకూడదని, మీ దగ్గరకు వచ్చే గిరిజనుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయకూడదని, నిబంధనలకు మించి అధిక చార్జీలు వసూలు చేసే ఆర్ఎంపీ పై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన, ప్రోగ్రాం అధికారి రాము, ప్రైవేట్ ల్యాబ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వై.ఎన్.ఎస్.ఏ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

### పలువురి అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /అక్షరం న్యూస్/ మే 26 :**

జిల్లాలో ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్ సైన్స్ డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న . హెచ్ఆర్. జి. సుగుణారావు వై.ఎన్.ఎస్.ఏ కోర్సు పూర్తి చేసి మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు.

ఆదివారం సాయంత్రం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో ఈ సర్టిఫికెట్ను అందుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకుడు, తూమాట్ల వెంకన్న ఆధ్వర్యంలో, ప్రముఖ ట్రైనర్ డాక్టర్ ఎస్ చెన్న అప్పారావు నేచురల్ హీలింగ్ సెంటర్ ద్వారా యమమోటో న్యూ స్కాల్ ఆక్యూపంచర్(వై ఎన్ ఎస్ ఏ )బేసిక్ అండ్ అడ్వాన్స్ కోర్సులు పూర్తిచేసి ఈ సర్టిఫికెట్ను

డా.అనిల్ కుమార్, డా.ఆరూరి సుధాకర్, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండా నాగేశ్వరరావు, ఎం. నరసయ్య, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, అర్జున్ రావుల చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నాడు. కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం లు అభినందించారు.

## విద్యుత్ షాక్ తో వెల్డింగ్ మెకానిక్ మృతి





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 26/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి డివిజన్ లింగంపేట్ మం డల కేంద్రంలో మొహమ్మద్ అజీజ్(33) అ నే యువకుడు సోమవారం విద్యుత్ షాక్ తగిలి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్ట ణ కేంద్రానికి చెందిన అజీజ్ గత నాలుగు సంవత్సరాల నుండి లింగంపేట్ మండల కేంద్రంలో వెల్డింగ్ షాప్ నడుపుకుంటూ జీ వనం సాగిస్తున్నాడు రోజు మాదిరిగానే సో మవారంమధ్యాహ్నం2గంటల ప్రాంతంలో వెల్డింగ్ చేస్తుండగాప్రమాదవశాత్తు కరెంటు సరఫర అయి స్పృహ కోల్పోయి క్రింద పడి పోయాడు అది గమనించిన తమ్ముడు అం జద్ ప్లగ్గులో నుండి వెల్డింగ్ వైర్ తీసివేసి అ తనికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించారు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించిన డాక్టర్లు అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపా రుమృతునికి భార్య అమ్రిన్ బేగంకూతురు మదియా ఫాతిమా(8) కుమారులు మొహ మ్మద్ అజాన్(5) మొహమ్మద్ అయాన్( 2 )సంవత్సరాలుఉన్నారు అందరితో కలుపు గోలుగాఉండేఅజీజ్ మృతితో ఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలోని ఇనాందార్ గల్లీలో విషాద ఛాయలు నెలకొన్నాయిఈ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ జ డ్పిటిసి ఎల్లారెడ్డిముస్లిం వెల్ఫేర్ కమిటీ అ ధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్ విజ్ఞప్తి చేశారు

## ఎస్ ఐ గా పదోన్నతి పై వెళ్తున్న ఎంఎఎం సిద్ధికి కు ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 26/అక్షరం న్యూస్:**

పదోన్నతితో బాధ్యత మరింత పె రుగుతుందని ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు ఎల్లారెడ్డికి 2023 సంవ త్సరంలో బదిలీపై వచ్చి ఏఎస్ఐ గా విధు లు నిర్వహించిన మొహమ్మద్ అబ్దుల్ ము జీబ్



సిద్ధికి ఎస్సై గా పదోన్నతి పొంది సిద్ది పేట జిల్లాకు సోమవారం బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పట్టణ ఎ స్సై బొజ్జ మహేష్ తన సిబ్బందితో కలిసి ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలి పారు ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మా ట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంఎఎం సిద్ధికి నిబద్ధత అంకితభావంతో పనిచేశారని కొని యాడారు పదోన్నతి లభించడం విధి నిర్వ హణలో మరింత బాధ్యతను పెంచుతుం దని భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఉన్నతాధికారుల ప్రశంసలు అం దుకొని ఇటువంటి పదోన్నతులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్ర మంలో పోలీసు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు

## టేకులపల్లి పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం మే 26 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# దుర్భరంగా మారుతున్న జీవితపు ఆఖరి మజిలీ

## ఆస్థులు రాయించుకుని రోడ్ల పై వదిలి వేస్తున్న వైనం - నిన్ను చూడాలి నాన్న అంటూ రోదిస్తున్న తల్లిదండ్రులు.

## వృద్దుల సంరక్షణ మన సంస్కృతిలో భాగం- సామాజిక అవగాహన అవసరం.



**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. మే 26.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

వంశాన్ని ముందుకు నడిపేందుకు, చస్తే పాడే' మోసేందుకు, సంతానం ఉండాలని ప్రతి తల్లి తండ్రులు తాపత్రయ పడతారు. మారిన సమాజ పరిస్తితుల దృష్ట్యా ఇద్దరు పిల్లలతో సరి పెట్టుకుని, వారికి మంచి జీవితం ప్రసాదించాలని తల్లి తండ్రులు చేయని త్యాగం అంటూ ఉండధు, తమ బతుకుల్ని మర్చి పోయి పిల్లల బాగోగులే ముఖ్య ఉద్దేశ్యంగా జీవించడం, వారి ప్రతి చిన్న, పెద్ద అవసరాలను తీర్చడం కోసం తల్లి దండ్రులు చేయని పని అంటూ ఉండధు. తమ సంతానాన్ని పిచ్చిగా ప్రేమిస్తూ జీవితమంతా ఊడిగం చేసి వారి బాగోగులే లక్ష్యంగా బతికి,వారి నుంచి కోరుకునేధి కేవలం వృద్ధాప్యం లో గౌరవ ప్రద జీవితం. చస్తే గౌరవంగా పూడ్చడమే కాల్చడమో చేయడం. ఇదే ప్రతి తల్లి దండ్రులు కోరుకుంటున్నది. దురదృష్ట వశాత్తు. తమకు జీవితాన్ని ప్రసాదించిన వారిని కడసారి చూపుకు కూడ నోచుకోలేని విధంగా సంతానం మారిపోతుంది. విదేశాల్లో ఉద్యోగమంటూ వెళ్ళి, జీవన పరుగులో స్వదేశంలో తమను కన్న వారున్నారని, వారి పట్ల కొన్ని భాద్యతలు ఉన్నాయనే విషయాన్నికూడ విస్మరిస్తున్నవారెందరో ఉన్నారు. కేవలం హైదరాబాద్ నగరంలోనే రోజుకు 10 మంధి కంటే ఎక్కువ వృద్దులు బస్టాండ్, రైల్వే స్టేషన్ల లో ఎటు వెల్లలో తెలియక పోలీసులను ఆశ్రయిస్తున్నా సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయ్యా ఈ నంబర్ కు ఫోన్ చేయండని దారిలో పోయే వారిని బతిమిలాడుకుని ఫోన్ చేస్తే, వారెవరో తమకు తెలియదని, మరో సారి ఫోన్ చేయవద్దని కసురుకుని ఫోన్ కట్ చేస్తున్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అసలు ఏమి జరిగిందో ఆరా తీస్తే, పర దేశం లో స్థిర పడ్డ తమ కూతురు ,లేదా కొడుకులు తెలివిగా ప్రేమ గా మాట్లాడి ఆస్తి అంతా తమ పేరు పై రాయించుకుని



వారిని రోడ్డు పై వదిలి ఉడాయిస్తున్న విషయాలు తెలుస్తున్నాయి, ముఖ్యంగా ఖరీదైన ప్రాంతాల్లో ఆస్తులున్నవారిని చికిత్సపేరిట ప్రభుత్వ ఆసుపత్రి కు తీసుక వెళ్ళి అక్కడ వదిలేసి విదేశాలకు వెళ్ళి పోతున్నారు. కొందరు చికిత్స పూర్తి చేసుకుని రోడ్ల పైకి రావడం, ఎటు వెళ్లలో తెలియక రోడ్ల పై అడుక్కుంటూ జీవనం సాగిస్తున్నారు. పట్టణం లో దొరికే కొన్ని వృద్దుల మృత దేహాల వద్ద దొరికిన ఫోన్ నంబర్ లకు ఫోన్ చేస్తే వారెవరో మాకు తెలియడంతో ఫోన్ కట్ చేయడం, మళ్ళీ ఫోన్ చేస్తే ఫోన్ స్విచాఫ్ రావడం, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి లో చని పోయిన వారి గురించి వారి పిల్లలకు సమాచారం అందిస్తే మాకు రావడం కుదరధు,డబ్బులు పంపిస్తాం. మీరే పని కానివ్వండి, మరో మారు మాకు ఫోన్ చేయకండి అంటూ విసుక్కుంటున్న విషయాలు తెలుస్తున్నాయి.గ్రేటర్ పరిధిలో ఏటా 500లకు పైగా అనాథ మృతదేహాలను గుర్తిస్తున్నారు.అందులో అధికశాతం వృద్ధులే. ఇక వృద్ధశ్రమాలలో పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, వృత్తి రీత్యా స్వంతంగా సేవలు చేయలేమని కారణాలు చెబుతూ వృద్ధశ్రమాల్లో చేర్పించి మళ్ళీ తిరిగి చూసిన దాఖలాలు లేని వారెందరో ఉన్నారు. పెంచి పెద్ద చేసిన పిల్లలే వారిని భారంగా భావిస్తున్నారు. ఆస్తిపాస్తులు రాయించుకొని నగరంలో వదిలేసి వెళ్లిపోతున్నారు. చనిపోయాక మృతదేహాల వద్ద దొరికిన ఫోన్ నంబర్లను సంప్రదించినా స్పందించకుండా కఠినంగా వ్యవహరిస్తుండటం దయనీయం. ఆత్మీయుల మధ్య సాగాల్సిన చివరిమజిలీ.. పాడె మోసేందుకు ఆ నలుగురు కూడా లేకుండా ఒంటరిగా బతుకు ముగిస్తున్నారు. ఎంతో గౌరవంగా బతికిన వారు కూడ జీవితపు చివరి దశలో బిక్షాటన చేస్తూ రోడ్డు పక్క తనువు చాలిస్తున్నారు. తమ జీవితాన్ని పిల్లల ఎదుగుదాలే ధ్యేయంగా జీవితాంతం త్యాగం చేసే తల్లి దండ్రులను వారి చివరి రోజుల్లో ఒంటరిగా వదిలేయడం మానవత్వానికి వ్యతిరేకం, మన పరిసరాల్లో ఇలాంటి సంఘటనలను తీవ్రంగా వ్యతిరేకించాలి. వృద్దుల సరక్షణ అనేది సమాజంలో అత్యంత ముఖ్యమైన భాద్యత. మన సంస్కృతి లో భాగం. జీవితపు చివరి రోజుల్లో వారికి ప్రేమ, గౌరవం, సరక్షణ అందించడం పిల్లల ధర్మం.అలా చేయని పక్షాన మనుషులు గా మనం అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పు కోవచ్చు గాని మానవీయ విలువలను కాపాడలేని ఓ విఫల సమాజంగా మిగిలిపోతాం.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 26 అక్షరం న్యూస్**

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మే ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సి.లక్ష్మి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఎన్ టి పి సి నారాశాలపల్లి కు చెందిన ఎస్. ప్రవీణ్ రామగుండం ఎన్టిపిసి నిర్మాణంలో తమ భూములు పోయినందున నాన్న గారికి ఉద్యోగం ఇచ్చారని, తన తండ్రి కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా జులై 9,2024న మరణించారని, తనకు వారసత్వంగా ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇవ్వడం లేదని తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎన్.టీ.పి.సి, వారధి అధికారులకు రాస్తూ విచారణ చేపట్టి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం 10వ వార్డు రంగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు నివాస గృహాల సముదాయం మధ్యలో నుండి జియో సెల్ టవర్ తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండాకు చెందిన బి.అంజి కుమార్ తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉందని, దీనిని గ్రామ గ్రంథాలయం గా వినియోగించుకొనుటకు అనుమతించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 'తొందరపడి ఒక కోయిల ముందే కూసినట్టు"

## వాతావరణం చల్లబడక ముందే కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చిన అధికారులు

## ఇదే చిత్తశుద్ధి వేతనాలు సకాలంలో ఇవ్వడంలో, వేతనాలు పెంచడంలో, వైద్యం అందించడంలో అధికారులు చూపించాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

తొందరపడి ఒక కోయిల ముందే కూసిన చందంగా తుఫాను కారణంగా వచ్చిన వర్షాలను ఆసరాగా చేసుకుని వాతావరణం చల్లబడక ముందే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పని వేళలను మార్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేసి కొంతమంది అధికారులు సంబర పడుతున్నారని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. కనీసం నెలరోజులు కూడా వేసవికాలంలో పని వేళలు మార్చకుండా పూర్తిస్థాయిలో వాతావరణం చల్లబడక ముందే వేసవికాలం పూర్తి కాకముందే కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్చడం అధికారులకు కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఉన్న ద్వేషపూరిత వైఖరికి నిదర్శనం. అయినప్పటికీ నీ కాంట్రాక్ట్ కార్మికులు పనిలో వెనక్కి తగ్గకుండా డ్యూటీలు నిర్వహిస్తున్నారు. అధికారులు కూడా ఇదే చిత్తశుద్ధి వేతనాలను సకాలంలో ఇప్పించడంలో, కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందించడంలో, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చూయించాలి. రామగుండం 1 డివిజన్లో సకాలంలో వేతనాలు ఇవ్వక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది అధికారులు మాత్రం వేతనాలు ఇప్పించే చిత్తశుద్ధి లేక సంబరపడుతున్నారు. కార్మికులపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కార్మికుల నువ్వు కట్టు బానిసలుగా చూస్తున్నారు. అధికారులు తమ అంత పనులకు సైతం కార్మికులను వాడుకుంటూ రాచరిక విధానాలను అనుసరిస్తున్నారు. ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యమై పోరాటపాట పట్టవలసి వస్తుందని సింగరేణి యాజమాన్యానికి కార్మికులకు వేధిస్తున్న అధికారులకు స్పష్టం చేస్తున్నాం అని హెచ్చరించారు.

# అంతర్జాతీయ పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారి కుమార్తె మేఘన.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించి కాంస్య పతకం సాధించిన ఏసీపీ సాదుల సారంగ పాణి కుమార్తె మేఘన సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ని మర్యాద పూర్వకంగా కలవగా సీపీ ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే... టిజిపిఎ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ సారంగపాణి కుమార్తె గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్‌లో %×ూాఖీ% జూనియర్ ప్రపంచ కప్ 2023, జర్మనీ, జట్టు బంగారు పతకం, ఆసియా ఛాంపియన్‌షిప్ 2023, దక్షిణ కొరియా, జట్టు వెండి పతకం, %×ూాఖీ% ప్రపంచ ఛాంపియన్‌షిప్, దక్షిణ కొరియా 2023లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 3 జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు మరియు బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పతకాలు: జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకం సాధించడం జరిగింది. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాట్టడం జరిగింది..దఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ తన కార్యాలయములో సాదుల మేఘన ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను క్రీడల్లో వున్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిమచడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# లింగాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా కొనసాగించాలని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన నిమ్మరాజుల రవి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాష్ట్ర సమితి నాయకుడు నిమ్మ రాజుల రవి ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ ప్రజలు మహిళలు సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ని కలిశారు. లింగాపూర్ గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేసి గ్రామ పంచాయతీగా కొనసాగించాలని వినతి పత్రంలో కలెక్టర్ గారిని కోరారు. ప్రజావాణి సందర్భంగా వినతి పత్రం తీసుకున్న అడిషనల్ కలెక్టర్ వెంటనే అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి రాశారు కలెక్టర్ అరుణశ్రీ వినతిపత్రం తీసుకొని వారి సమస్యలను విని వెంటనే ప్రభుత్వానికి ఈ వినతి పత్రాన్ని పంపిస్తామని మీ సమస్యను పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని వారన్నారు. అనంతరం నిమ్మరాజుల రవి మీడియాతో మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 1000 ఎకరాల వ్యవసాయ భూములతో పాటు పాడి పంటలతో కళకళలాడిన లింగాపూర్ గ్రామం తదనంతరం సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఓపెన్ కాస్ట్ కు భూములు అప్పజెప్పడం వల్ల ఉపాధి కోల్పోయి వ్యవసాయం కోల్పోయి వలస కూలీలుగా లింగాపూర్ ప్రజలు మారారని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఉపాధి హామీ పనులపై గ్రామ ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని ఇలాంటి తరుణంలో లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం బరువెక్కిన గుండెలపై గుదిబండ పడట్లేనని అన్నారు.టాక్సిలు అధిక పన్నుల రూపంలో ప్రజలపై భారం పడడమే కాకుండా ఉపాధి హామీ పని కోల్పోయి దిక్కు తోచని స్థితిలోకి వెళ్లారని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఎదరైతాయాని గత గత ప్రభుత్వం 2018 లో మున్సిపల్ లో విలీనం చేసినప్పటికీ ప్రజల అభీష్టం మేరకు మళ్ళీ గ్రామ పంచాయతీగా కొనసాగించిందని కాబట్టి ఈ ప్రభుత్వం కూడా పునరాలోచించుకొని జీవోను రద్దు చేసి గ్రామపంచాయతీగా కొనసాగించాలని మాట్లాడారు. నిమ్మరాజుల రవి వెంట పల్లికొండ తిరుపతి, పిట్టల రాములు, పల్లికొండ శంకర్,కన్నం మోహన్,గుర్రం రాజలింగు,పల్లికొండ మల్లయ్య,ఆర్కుటి నంబయ్య,మెడి శంకర్, నిమ్మరాజుల రజిని,పల్లికొండ కవిత,గాజుల రమ,తనుగుల మంగ,పల్లికొండ మల్లమ్మ,వేముల విజయ, పల్లికొండ రాజమ్మ,ఎల్కాటూరి శ్రావణి,ఇరికిల్ల శ్రీలత,గుండు వనిత,పిట్టల కళావతి,పల్లె లక్ష్మి,ఆర్కుటి అంజలి,పులి శంకరమ్మ, కొక్కుల కనకలక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

## రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

## 4 పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముందస్తుగా సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు

## గుంజపడుగు ప్యాక్స్ కార్యాలయం నందు పీఏం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్ట్ మంజూరు పత్రాలు అందించిన మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, ప్రతినిధి మే-26 అక్షరం న్యూస్**

3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని మండలం గుంజ పడుగు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో 2.90 కోట్ల నిధులతో పీఏం కుసుమ్ కార్యక్రమం క్రింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు మంజూరి పత్రాలను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కే. రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకాన్ని రైతులకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుకూలంగా ఉండేలా రాష్ట్రంలోనే మొదటిసారిగా మన జిల్లాలో 4 చోట్ల సోలార్ ప్రాజెక్టు మంజూరు చేసుకున్నామని , దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిఏసిఎస్ మంథని, పిఏసిఎస్ అప్పన్నపేట, పిఏసిఎస్ కాల్వ శ్రీరాంపూర్, పిఏసిఎస్ ధర్మారం, పిఏసిఎస్ చొప్పదండి పరిధిలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కరీంనగర్ సహకార బ్యాంకు నుంచి 3 కోట్ల రూపాయల రుణం మంజూరు చేసినందుకు సంబంధిత అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సహకార సంఘాలకు సోలార్ ప్రాజెక్టు ద్వారా 50 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఉమ్మడి



కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ప్యాక్స్ ద్వారా సంవత్సరానికి 7300 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పెట్రోల్ పంప్, రైస్ మిల్ వంటి వివిధ వాణి వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు.

జిల్లాలో ఉన్న 131 పిఏసిఎస్ లలో కూడా పీఎం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్టు విస్తరించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాలను తీరుస్తూ మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాలకు ఆదాయ వనరులు సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు, పరిశ్రమలకు గృహ వినియోగదారులకు ఇబ్బంది రావద్దని ప్రజా ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొని వచ్చిందని, 3 వేల మెగావాట్ల ఉత్పత్తి మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, ఆధునిక పరికరాల సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ ఎక్కడ కూడా కోతలు విధించడం లేదని, 200 యూనిట్ల వరకు ఉచితంగా పేదలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లాలో సహకార సంఘాల తో పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు కలెక్టర్ అధ్యక్షతన కృషి చేయాలని మంత్రి సూచించారు.లిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పీఎం కుసుమ్ క్రింద ప్రతి మండలంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చే కూడా సోలార్ ప్రాజెక్టు పెట్టించాలని నిర్ణయించి ముందుగా గుంజపడుగు, అప్పన్నపేట, ధర్మారం కాల్వ శ్రీరాంపూర్ 4 ప్యాక్స్ ఎంపిక చేసి అవసరమైన భూమి గుర్తించి మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఎన్.పి.డి.సి.ఎల్ తో చర్చించి ప్రాజెక్టు ఆమోదింప చేశామని, నాబార్డు వారు కూడా అతి తక్కువ ఒక్క శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం కనీసం 50 నుంచి 70 లక్షల వరకు ఆదాయం వస్తుందని , ప్యాక్స్ వద్ద నిధులుఅందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి స్వప్న మహేష్ ని ఘనంగా సన్మానించిన గుంటూరు సేవకులు...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇందిరమ్మ కాలనీ, ఎన్. టి. పి. సి. రామగుండం కి చెందినప్రేమ చారిటబుల్ ట్రస్ట్ పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్న మహేష్ చేస్తున్న సామాజిక సేవకార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్, గుంటూరు కి చెందిన ఈ. పి. ఎఫ్. -95 ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక గుంటూరు, అవగహన సోషల్ హాల్ లో ప్రత్యేక ఆత్మీయ సత్కారం కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఎల్. మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గుంటూరు మాజీ ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణ్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఆర్. టి. సి. ఆఫీసర్స్ భాస్కర్ రెడ్డి, సాంబాశివారావు, ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అధికారి పత్చాలా. సురేష్ బాబు లు పాల్గొన్నారు.ఈ. పి. ఎఫ్ -95 ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెంచటానికి శాంతి యూత ర్యాలీలు, సామాజిక కార్యక్రమాలు వివరించిన అనంతరం రామగుండం ప్రాంతానికి చెందిన ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవ కార్యక్రమాలను వివరించి ముఖ్య అతిధి గుంటూరు మూడు సార్లు ఎమ్మెల్సీ గా సేవలను అందించిన మాజీ ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణ్ రావు తో దాసరి. స్వప్న మహేష్ ని ఘనంగా సత్కారించి జాతీయ స్థాయి ఉత్తమ సామాజిక కార్యకర్త ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ప్రభుత్వ రిటైర్డ్ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. మహేష్ సత్కారం పట్ల కిషోర్ యాదవ్ వడ్డెపల్లి శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత పాటించండి..

ప్రమాదాలను నివారించండి.

ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్.



**పెద్దపల్లి ప్రతినిధి మే 26 అక్షరం న్యూస్**

రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై హెల్మెట్ పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిసిపి కార్యాలయం నుండి పెద్దపల్లి కమాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సి ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నేడు వాహనదారులు చాలామంది హెల్మెట్ పెట్టుకోకపోవడంతోనే ప్రమాదాలు జరిగి మరణించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ రోడ్డుపై వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అలాగే అత్యధిక వేగంతో వెళ్లకుండా ఉండాలని పేర్కొన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపకూడదని ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇచ్చినాచో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఆర్ సి శేఖర్ ఈ డి శ్రీనివాస్ రెడ్డి జిఎం లు సతీష్ సురేష్ డి ఎం వెంకట్రాజం బి ఎం లు మల్లెతుల శ్రీనివాస్ యాదవ్ మహేందర్ డి వో లు కొట్టే భూమయ్య, గాజుల ప్రసాద్, బాల శివప్రసాద్, దూడం సతీష్ జాన్ సాగర్ రావు గుజ్జుల రాజిరెడ్డి, గంగుల కుమార్ అత్య చంద్రమౌళి, జబ్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జూన్ నెలలో జిల్లా కలెక్టరేట్ నందు ఆధార్ వివరాల అప్ డేట్ కోసం మెగా క్యాంప్**

**జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి మే 26 అక్షరం న్యూస్**

ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జూన్ 3వ సోమవారం నాడు ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసుకునేందుకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్తర్‌లో ఏం జరుగుతోంది?

**గిరిజనులను ఊచకోత కోసి ఎన్కౌంటర్ల పేరుతో పోలీసు బలగాలు అరాచకాలు సృష్టిస్తూ చనిపోయిన శవాలను ముందు పెట్టుకొని పైశాచిక ఆనందం డాన్సులు చేయడం అనేక విమర్శలకు తావిస్తుంది మానవత్వం మంట కలిపి మృగాలుగా మారి అమాయక ఆదివాసుల మీద పడి విచ్చలవిడిగా కాల్పులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ప్రజాసంఘాలు పౌర సమాజం ఆరోపిస్తుంది**

**అక్షరం ప్రతినిధి హైదరాబాద్ 26**

ఇది ఇలాగే సాగితే ఈ నరం వేదాన్ని ఆపేది ఎప్పుడు అమాయక గిరిజనుల ప్రాణాలను కాపాడేది ఎవరు? ఇటీవల జరిగిన బూటకం ఎన్కౌంటర్లు ఎదురుకాల్పుల్లో మరణించారని అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఒక్కొక్క దళపతి వెంబడి 60 నుంచి 70 మంది ఉంటారని వారిని దాటుకొని దళపతిని ఎలా చంపుతారు ఎదురు కల్పులైతే ఎంతమంది పోలీసులు చనిపోతారు దీని వెనుక ఏం జరుగుతోంది ఎక్కడో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తులను పట్టుకొచ్చి కాల్చి చంపుతూ ఎన్కౌంటర్ గా చిత్రీకరించుకున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి అదేవిధంగా అమాయక గిరిజనులు విత్తనాల కోసం పెళ్లిళ్ల కోసం వేరే ఇతర సమస్యల కోసం ఒక దగ్గర కూర్చుండి మాట్లాడుకుంటే వారిని నక్సలైట్ల అని ముద్ర వేసి కాల్చి చంపి నక్సలైట్లుగా చిత్రీకరిస్తున్నారు నిజంగానే జరిగితే ఎంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు లెక్క చెప్పండి అని ప్రజా సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. గతంలో వాటిలో పనిచేసి లొంగిపోయిన వారిని రిక్రూమెంట్ చేసి వారి ద్వారా నక్సలైట్ల స్థావరాలు వెళ్లి మాజీ నక్సలైట్ అనే ముందట పంపి వారి చేతనే చంపిస్తున్నారని మీరు ఎంత మందిని చంపితే అన్ని డబ్బులు ఇస్తామని ఆశ చూపి ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నారని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి దీనిపై వెంటనే కాల్పుల విరమణ చేసి శాంతి చర్చలకు అవకాశం కల్పించాలని పలు ప్రజా సంఘాలు పౌర సమాజం కోరుతుంది ఇది ఏమి పట్టించుకోకుండా

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాల అడుగులు మాజీ మావోయిస్టుల సాయంతో దుర్భేధ్యమైన అడవుల్లో గాలింపు

**ప్రాణాలు కోల్పోతున్న అమాయక ఆదివాసీలు**

ఖనిజ సంపద కార్పొరేట్లకు కట్టబెట్టేందుకేనని విమర్శలున దేశంలో సుసంపన్నమైన ఖనిజ సంపదకు పెట్టింది పేరైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలో సాయుధ తిరుగుబాట్లను తుడిచిపెట్టడమే లక్ష్యంగా భద్రతా దళాలు మావోయిస్టులపై పూర్తి స్థాయి యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించిన కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు వార్‌జోన్‌గా మారిపోయింది. పది వేల మందికిపైగా సైనికులు ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను ఏరివేసే పనిలో నిమగమయ్యారు.



అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ (ఛత్తీస్‌గఢ్) అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఈ సంవత్సరం ఇప్పటి వరకూ కనీసం 201 మంది మావోయిస్టులను హతమార్చింది.

రాయ్ పూర్ (ఛత్తీస్‌గఢ్) : ఛత్తీస్‌గఢ్‌లోని నారా యణపూర్‌లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళపతి నంబాల కేశవరావు సహా 27 మంది హతమయ్యారు. ఆదివాసీలు గణనీయ సంఖ్యలో నివసిస్తున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో గడిచిన 16నెలల కాలంలో 400 మందికిపైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. అయితే వీరిలో ఎక్కువ మంది అమాయక ఆదివాసీలేనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దశాబ్దాల తరబడి నలుగుతున్న సమస్యకు పరిష్కారం సాధించడానికి కాల్పుల విరమణ పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పలువురు మేధావులు, ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మావోయిస్టులు సైతం చర్చల ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచారు. అయినప్పటికీ దీనిని కేంద్రం ఏ మాత్రం పట్టించుకోకుండా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తోంది. మావోయిస్టుల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న కఠిన వైఖరి శాంతి స్థాపనకు దోహదపడుతుందా లేక ఇప్పటికే దేశంలో అత్యంత అణగారిన వర్గాలలో ఒకటిగా ఉన్న ఆదివాసీలను మరింత వంచిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా ఉంది.

**ఆ అడవిలో అపార సంపద**

పదివేల మందికిపైగా కేంద్ర బలగాలతో సాగుతున్న తాజా ఆపరేషన్ ఛత్తీస్‌గఢ్‌లో ఖనిజ సంపదకు పెట్టింది పేరైన బస్తర్ అటవీ ప్రాంతం చుట్టూ కేంద్రీకృతమైంది. దీని విస్తీర్ణం 38,932 చదరపు కిలోమీటర్లు. ఇది దాదాపుగా అమెరికాలోని కెంటుకీ పరిమాణంలో ఉంటుంది. ఒక్క బస్తర్‌లోనే ప్రభుత్వం 320 భద్రతా శిబిరాలను ఏర్పాటు చేసింది. బస్తర్‌లో 30 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. భద్రతా శిబిరాలలో సిబ్బంది సంఖ్య అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. ఒక్కో శిబిరంలో కనిష్టంగా 150 మంది, గరిష్టంగా 1,200 మంది సిబ్బంది ఉంటారు. మావోయిస్టులపై జరిగే ఆపరేషన్‌లో సాయపడ డానికి శిబి రాలలో తరచుగా నిఘా, కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేస్తుంటారు. బస్తర్‌లో జరుగుతున్న మావోయిస్టుల ఏరివేత చర్యలలో 20 వేల మంది స్థానిక పోలీసులు కూడా భాగస్వాములు అవుతుంటారు. అత్యంత శక్తివంతమైన కెమెరాలను, థర్మల్ ఇమేజింగ్ సెన్సార్లతో కూడిన అధునాతన డ్రోన్లను, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుండడంతో దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలను పసిగట్టడం సులభమవుతోంది.

**బూటకపు ఎన్‌కౌంటర్లు -చట్టవిరుద్ధ హత్యలు**

2000వ దశకంలో ఖనిజ సంపద కలిగిన గిరిజన ప్రాంతాలలో సుమారు మూడింట ఒక వంతు ప్రాంతం నక్సల్స్ నియంత్రణలో ఉండేది. దీనినే రెడ్ కారిడార్ అంటారు. ఇది ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, జార?ండ్, మహారాష్ట్రల్లో విస్తరించి ఉంది. అయితే మావోయిస్టుల ప్రభావం క్రమేపీ తగ్గిపోవడం మొదలైంది. 2013లో 126 జిల్లాలలో వీరి ప్రభావం కన్పించగా గత సంవత్సరం ఏప్రిల్ నాటికి వాటి సంఖ్య 38కి తగ్గిపోయింది. మావోయిస్టులపై జరుపుతున్న సైనిక దాడుల్లో విజయం సాధించామని ప్రభుత్వం చెప్పుకుంటుండగా భద్రతా దళాలు బూటకపు ఎన్‌కౌంటర్లు, చట్టవిరుద్ధ హత్యలు చేస్తున్నాయని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) వంటి మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఏడాది నుండి బస్తర్‌లో హింస, మానవ హక్కుల ఉల్లంఘనలు, సైనికీకరణ బాగా పెరిగాయని అవి చెబుతున్నాయి. బూటకపు ఎన్‌కౌంటర్లలో అమాయకులైన గిరిజనులను పొట్టనపెట్టుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. గడిచిన సంవత్సరంన్నర కాలంలో రాష్ట్రంలో 11బూటకపు ఎన్‌కౌంటర్లు జరిగాయని పీయూసీఎల్ తెలిపింది. మార్చి 25న బస్తర్‌కు 160 కిలోమీటర్ల దూరంలోని బీజాపూర్ జిల్లాలోని ఓ గ్రామంలో మావోయిస్టులను ఎన్‌కౌంటర్‌లో హతమార్చామని పోలీసులు చెప్పారు. అయితే పోలీసులు రాత్రి వేళ గ్రామాన్ని చుట్టుముట్టి 17 మందిని తీసికెళ్లారని, వారిలో ఏడుగురిని విడిచిపెట్టి ముగ్గురిని కాల్చి చంపారని, మిగిలిన వారిని వారి వద్దే ఉంచుకున్నారని గ్రామస్థులు ఆరోపించారు.

**బీజేపీ పాలనలోనే...** ఛత్తీస్‌గఢ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మావోయిస్టుల విషయంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తోంది. 2020-2023 మధ్య కాలంలో కాంగ్రెస్



హయాంలో 141 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. అదే బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క 2024లోనే 223 మంది మావోయిస్టులను మట్టుబెట్టామని భద్రతాదళాలు ప్రకటించాయి. గత పదిహేను నెలలుగా భద్రతా దళాలు నక్సల్స్‌తో పోరాటం చేస్తున్నాయని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ శాయి తెలిపారు. నక్సలిజం నుంచి భారత్‌కు విముక్తి కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా కృతనిశ్చయంతో ఉన్నారని, ఆ దిశగా ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకున్నామని, మరింత వేగంగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. ప్రస్తుతం కర్రెగుట్ట అటవీ ప్రాంతంలోని అనుమానిత మావోయిస్టు స్థావరాలను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. ఈ ఆపరేషన్‌లో సైనిక హెలికాప్టర్లు వారికి సాయపడుతున్నాయి. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో పారామిలటరీ, ప్రత్యేక దళాలు సహా 66,000 మంది భద్రతా సిబ్బంది మోహరించి ఉన్నారు. వీరిలో సుశిక్షితులైన కమాండోలు కూడా ఉన్నారు.

**సహజ వనరుల దోపిడీని అడ్డుకుంటున్నందుకే**

%ఏదేమైనా మావోయిస్టుల ప్రభావం క్రమేపీ తగ్గి పోతోంది. నియామకాలు జరగడం లేదు. ఆయుధ నిల్వలు కూడా అడుగంటి పోతున్నాయి. 40 మంది కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుల్లో ఇప్పుడు 18 మంది మాత్రమే మిగిలారు. మిగిలిన వారు చనిపోవడమో లేదా అరెస్ట్ కావడమో జరిగింది. అదే సమయంలో భద్రతా దళాల విస్తరణ జరిగింది. కొత్త శిబిరాలు నిర్మితమయ్యాయి. నిఘా, శిక్షణ మెరుగయ్యాయి. పలు ప్రాంతాలపై మావోయిస్టుల పట్టు సడలిపోతోంది. సహజ వనరుల దోపిడీని అడ్డుకోవడమే తమ ఉద్యమ లక్ష్యమని మావోయిస్టులు చెబుతున్నారు. ముఖ్యంగా బడా కార్పొరేట్ శక్తులకు మైనింగ్ లీజులు ఇవ్వడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల స్థానిక గిరిజనులు నిరాశ్రయులవుతున్నారని వారు వాదిస్తున్నారు. బస్తర్ ప్రాంతంలో 51 ఖనిజ లీజులు ఉండగా వాటిలో 36 ప్రయివేటు సంస్థలకే కట్టబెట్టారు.

**ప్రత్యేక పోలీస్ అధికారులుగా ఆదివాసీలు**

గత 25 సంవత్సరాల కాలంలో బస్తర్‌లో అనేక ఎన్‌కౌంటర్లు జరిగాయి. కానీ కేవలం రెండింటి పైన మాత్రమే న్యాయ విచారణ జరిగింది. మైనింగ్ ప్రాజెక్టులు, సైనికీకరణకు వ్యతిరేకంగా శాంతియుతంగా జరిగిన నిరసనలను కూడా తీవ్రంగా ణచిచేశారు. ఇటీవలి కాలంలో గిరిజనులను(వీరిలో చాలా మంది మాజీ మావోయిస్టులు)ప్రభుత్వం దళాలలో నియమించుకుంటోంది. వారిని మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలో వినియోగించుకుంటోంది. ఎందుకంటే దుర్భేధ్యమైన అటవీ ప్రాంతాల అణువణువులన్నీ వారికి తెలుసు. మావోయిస్టుల స్థావరాలను కూడా వారు గుర్తించగలరు. అయితే ఆదివాసీలను ప్రత్యేక పోలీసు అధికారులుగా తీసుకోవడం విమర్శలకు తావిస్తోంది. ఆదివాసీల ఎన్కౌంటర్లో లెక్కచరిపోకపోతే ఎవరైతే రిక్రూట్మెంట్ చేసి ముందుకు వెళ్తున్నారు వారిని చంపి ఎన్కౌంటర్ గా చిత్రీకరిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ప్రైవేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ముగ్గురికి చెక్కులు అందజేశారు. నగరంలోని సారథి నగర్ కు చెందిన తంగేళ్లపల్లి కాంతమ్మకు రూ. 31వేలు, ముదిగొండ మండలం చిరుమర్రి కి చెందిన గాలి నాగమ్మకు రూ. 11వేలు, ఎర్రుపాలెం మండలం ఇనగాలికి చెందిన వేమిరెడ్డి జయమ్మకు రూ. 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని, వేగవంతంగా చెక్కులు మంజూరు చేస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 2 నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే -26 అక్షరం న్యూస్**

జిల్లాలో పైలట్ మండలం గా ఎంపికైన ఎలిగేడు లో జూన్ రెండు నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సందర్శించి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నూతన ఆర్ఓఆర్ చట్టం, భూ భారతి ప్రకారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నాటికి పైలెట్ మండలంలో ఉన్న భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, మన పరిధిలో ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్పైని మర్యాదపూర్వ కలిసిన సిపిఐ నాయకులు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్)



వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి రామారావును సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టుపల్లి రాఘవరావు ,గారాపాటి అశోక్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## చీమలుపాటి బిక్షం కి బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు పరామర్శ...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్)

జూలూరుపాడు కాకర్ల గ్రామంలో జూలూరుపాడు పిఏసిఎస్ చైర్మన్ చీమలుపాటి బిక్షం సతీమణి రాధమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు తదితరులు ఉన్నారు.

## సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)



ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్ భార్య ఊహ మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహ ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు

## ముగిసిన యువ ఇండియా సమ్మర్ క్యాంపు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 26:

వేసవి సెలవుల్లో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు వారి నైపుణ్యాలను మరింత పెంపొందించేందుకు మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 8వ తేది నుండి 18 రోజుల పాట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యువ ఇండియా సమ్మర్ క్యాంపు' ముగింపు సమావేశం సోమవారం జరిగింది. క్యాంప్ విద్యార్థులకు ఫన్ మ్యాథ్స్, కంప్యూటర్, గణిత బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, కరాటే, డ్యాన్స్, డ్రాయింగ్, పెయింటింగ్, మెహందీ డిజైన్స్, అల్లికలు, మైండ్ గేమ్స్, పజిల్స్ తదితర అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను, శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులందరికి సర్టిఫికెట్లను అం దజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహులు, సత్యప్రకాష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ లావణ్య, ఆలం, రమ, సిఆర్పి జ్యోతి, సరిత, తరుణ్, సౌజన్య, వంశీకృష్ణ, కళావతి, వంశీ తదితరులు

## కానిస్టేబుల్ బాలాజీని సన్మానించిన గోపాలపేట నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన పోలీస్ కానిస్టేబుల్ బానోతు బాలాజీని గోపాలపేట నాయకులు సోమవారం సన్మానించారు. గోపాలపేట మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్ఐ కొండలరావు, అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు సురేష్ ఉన్నారు.

# స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి. ..

### సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగునీరు అందించాలి..

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### మార్కెట్లోకి నకిలీ విత్తనాలు రాకుండా ప్రభుత్వం, అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి పాలక మండలీలను ఏర్పాటు చేసి తగిన స్థాయిలో నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పరచాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి భవనంలో డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు మచ్చ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలు, మండలాల్లో పాలక మండలి లేక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు అందక సమస్యలు పేరుకుపోయినయని, వెంటనే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సీతారామ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన జరిగినాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీతారామ ప్రాజెక్టు తగిన స్థాయిలో నిధులు కేటాయించి కాలువల పనులు పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి సాగర్ కాల్వ ఆయకట్టు ప్రాంతంతో పాటు, కారేపల్లి, కామేపల్లి ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం ఆనాడు మహాప్రస్థానం, రైతు మహా పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం తోనే శంకుస్థాపనలు జరిగాయని గుర్తు చేశారు. గోదావరి నీళ్ల పాలేరుకు అనుసంధానం చేసి బీడు భూములను సాగులోకి తేవాలని కోరారు. ప్రభుత్వం సరైన పద్ధతిలో స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరో సాగునీటి సాధనకై ఉద్యమానికి శ్రీకారం చెబుతామని తెలిపారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిందని, మార్కెట్లో నకిలీ విత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీల మీద నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్, మండలాల స్థాయిలో జూన్ నెలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు దొంతబోయిన నాగేశ్వరావు, తోట నాగేశ్వరరావు, కే.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, వజ్జా రామారావు, బానోతు బాలాజీ, బాదావత్ శ్రీనివాస్, తాతా పద్మ, బోయినపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శవాలతో కూడా యుద్ధం చేస్తారా..?

### శవాలు అప్పగించకుండా ఆనవాళ్లు, సాక్ష్యాలు తారుమారు చేసే కుట్ర..?

### మృతదేహాలను అప్పగించి అంత్యక్రియలు జరిగేలా చూడాలి..

### సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్ )

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెంది 6 రోజులైనా బంధువులకు వారి మృతదేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి, శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యాబట్టారు.

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి మృతదేహాలను అప్పగించడానికి 6 రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్ళు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలిసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ.. మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు. అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన..

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 వైరా (అక్షరంన్యూస్)



శనివారం జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ శనివారం నాడు జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని అందులో భాగంగా సెవెంత్ నుంచి డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఐటిఐ ఎం ఫార్మసీ ఇంటర్ డిగ్రీ తదితరు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా 90 కంపెనీలతో మెగా జామ్ మేళా ఏర్పాటు చేశామని దానికి గాను ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులకి కల్పించిన అవకాశానికి ఆన్లైన్ ద్వారా 9400, ఆఫ్లైన్ ద్వారా 3000 వేల మొత్తం 12400 నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. శనివారం జరిగిన మెగా జాబ్ మేళాలో హాజరైనాయి 8889 మంది ఇంటర్వ్యూకి హాజరైనారు అందుకు మారుతి విడతగా 2504 కి ఆరోజు విడతగా నియమక పత్రాలు అందజేశారు రెండవ వార్తగా 1540 మంది నియమితులయ్యారు మొత్తం 4040 మందికి నియమకు పట్టడం చేయడం జరిగింది అందుకు ఈ కార్యక్రమం విజయ వంతం చేసినందుకు కాంగ్రెస్ నాయకులకు అధికారులకు నియోజకవర్గస్థాయి అధికారు లకు గ్రామ అధికారులకు పోలీసువారికి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చినవారికీ కమిటీ నియమించి వచ్చినా నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ, వాటర్, భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్ఫడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులుశీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, రావూరి అజయ్, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, తదితరులు పాల్గొన్నారు .

## సీనియర్ సిటిజన్ క్యారమ్స్ ఛాంపియన్షిప్ సాధించిన ఎం నరసయ్య



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ లో నిషా స్పోర్ట్స్ అకాడమీ మొట్టమొదటిసారిగా నిర్వహించిన సీనియర్ క్యారమ్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎన్టిపిసికి చెందిన ముషీనం నరసయ్య ఛాంపియన్షిప్ సాధించారు. తన సమీప ప్రత్యర్థి అబ్దుల్ సలాం పై ఏకపక్షంగా రెండు గేములు గెలిచి విన్నర్గా నిలిచారు. ఈనెల 24న ప్రారంభమైన ఈ సీనియర్ సిటిజన్ మెన్స్ అండ్ ఉమెన్స్ క్యారమ్స్ పోటీలు ఆదివారం ముగిసాయి. మెన్స్ అండ్ ఉమెన్స్ విభాగంలో లీగ్ కమ్ నాకౌట్ సిస్టం లో జరిగింది పోటీలలో విజయం సాధించి ఛాంపియన్స్ గా నిలిచిన ఎం నర్సయ్యకు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రన్ బహుమతి అందజేశారు. సీనియర్ చాంపియన్షిప్ గెలుచుకున్న నరసయ్య విజయం పట్ల గోదావరిఖని చెందిన క్యారమ్స్ క్రీడాకారులు వేముల కృష్ణయ్య బంగారి రాజయ్య విజయ్ కుమార్ కొమ్ము రవి వివి రావు శ్యాం డెక్కు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# బిట్‌కాయిన్ రికార్డ్..

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది.ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించింది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా -110,000 (రూ.91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

పలు కంపెనీల ఆసక్తి...మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు -0 బిలియన్ల (రూ.4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్ కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హెూల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది.రానున్న రోజుల్లో..ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం 1 కోటి కంటే ఎక్కువ) చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో వంటి ఇతర కాయిన్‌లు కూడా పెరుగుదలను నమదు చేశాయి.

# బిజినెస్

## నష్టాల నుంచి బయటపడ్డ మార్కెట్లు.. 769 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. గురువారం భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు శుక్రవారం భారీగా పెరిగాయి. అమెరికా బాండ్లపై రాబడులు తగ్గడం కలిసివచ్చింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ రంగాల షేర్లు రాణించడంతో మార్కెట్లు భారీగా పెరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 80,897.00 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,897.00 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,905.17 పాయింట్లు పెరిగింది. చివరకు 769.09 పాయింట్లు పెరిగి.. 81,721.08 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 243.45 పాయింట్లు లాభపడి.. 24,853.15 వద్ద ముగిసింది. ఎటర్నల్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్, నెస్లే, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, ట్రెండ్ లాభాల్లో ముగిశాయి. ఇక సన్‌ఫార్మా, గ్రాసిమ్ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 1.6 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ ఐటీ ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి. బ్యాంక్ 0.8 శాతం, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, 0.7 శాతం నుంచి 0.5 శాతం వరకు పెరిగాయి. ఫార్మా మాత్రమే 0.4 శాతం పడిపోయింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వంట నూనెల్లో ది బెస్ట్ ఆయిల్ ఇది..

### దీన్ని వాడారంటే మీకు ఎలాంటి వ్యాధులు ఉండవు..!



చాలా మంది వంట చేసందుకు రిఫైన్డ్ నూనెలను ఉపయోగిస్తుంటారు. రిఫైన్డ్ పల్లి నూనె, పొద్దు తిరుగుడు విత్తనాల నూనె, బ్రాన్ ఆయిల్‌ను వాడుతారు. కానీ రీఫైన్ చేయబడిన వంట నూనెలు మన ఆరోగ్యానికి మంచివి కావని, గానుగలో ఆడించిన నూనెలను వాడితేనే మంచి జరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. రీఫైన్ చేయబడిన నూనెలను ఒక ఉష్ణోగ్రత వద్దకు వేడి చేస్తే వాటిల్లో హానికారక సమ్మేళనాల పరిమాణం పెరుగుతుంది. అలాంటి నూనెలను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడితే ఆ సమ్మేళనాల పరిమాణం మరింత పెరిగి అవి మన శరీరంలో చేరి మనకు తీవ్రమైన అనారోగ్యాలను కలగజేస్తాయి. అదే గానుగలో ఆడించిన నూనెలు అయితే అంత త్వరగా సమ్మేళనాలను ఏర్పరచవు. కాబట్టి గానుగలో ఆడించిన నూనెలను వాడాలని సూచిస్తుంటారు. అయితే అలాంటి నూనెల్లో ఆలివ్ నూనె కూడా ఒకటి. సాధారణంగా ఆలివ్ నూనె మనకు రీఫైన్డ్ చేయబడినది లభించదు. దీన్ని గానుగలో ఎలాగైతే తయారు చేస్తారో దాదాపుగా అదే క్వాలిటీతో మనకు లభిస్తుంది. దీన్నే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ అని కూడా పిలుస్తారు. ఈ క్రమంలో ఇలాంట ఆలివ్ ఆయిల్‌ను వాడితే ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌న నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా అడ్డుకోవచ్చు.

హైబీపీ తగ్గేందుకు..ఆలివ్ ఆయిల్‌లో ఓలియోకాంథల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆలివ్ ఆయిల్‌ను వాడితే నొప్పులను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, మెటబాలిక్ సింగ్రోమ్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆలివ్ ఆయిల్ రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌ను వాడితే రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్‌ను కరిగించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్, స్ట్రోక్స్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు ఆలివ్ ఆయిల్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలను ఖర్చు చేసి కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు తగ్గుతారు.

టైప్ 2 దయాబెటిస్‌కు..టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులను నాశనం చేస్తుంది. జీర్ణాశయ అల్సర్లను తగ్గిస్తుంది. ఇలా ఆలివ్ ఆయిల్‌తో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని వంటల్లో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా రాత్రి పూట ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా అప్లై చేయవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

## తరచూ బిర్యానీని తింటున్నారా..? అయితే రోగాలకు స్వాగతం పలుకుతున్నట్లే..!


ప్రస్తుతం దేశంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా సరే ప్రజలు నాన్ వెజ్ రుచులను విడిచిపెట్టకుండా తింటున్నారు. ఇన్ స్టాగ్రామ్‌లో రీల్స్ లేదా యూట్యూబ్‌లో షార్ట్స్‌ను చూస్తున్న నెటిజన్లు వాటిల్లో వచ్చే ఫుడ్ వీడియోలను చూసి మైమరిచిపోతున్నారు. ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే చాలా వరకు రెస్టారెంట్లలో అనేక నాన్ వెజ్ వెరైటీలతోపాటు బిర్యానీ వెరైటీలు కూడా లభిస్తున్నాయి. అయితే ఘుమ ఘుమలాడే బిర్యానీని తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దాని రుచికి దాసోహం అయిపోయి బానిసగా మారితేనే కష్టం. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి జిహ్వా చాపల్యం తీర్చుకునేందుకు బిర్యానీని టేస్ట్ చేయవచ్చు. కానీ తరచూ బిర్యానీని తింటే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బిర్యానీని తరచూ తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు.అధికంగా క్యాలరీలు..బిర్యానీలో అధికంగా క్యాలరీలు ఉంటాయి. ఏ రకానికి చెందిన బిర్యానీ అయినా సరే కొంచెం అటు ఇటుగా క్యాలరీలు మాత్రం అధికంగానే ఉంటాయి. బిర్యానీ తయారీలో బియ్యం, మాంసం, నెయ్యి, అధికంగా నూనె, జీడిపప్పు వంటి వాటిని వాడుతారు. ఇవన్నీ అధికంగా క్యాలరీలను కలిగి ఉండే ఆహారాలే. కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో పెద్ద ఎత్తున క్యాలరీలు చేరుతాయి. ఇవి కొవ్వుగా మారుతాయి. ఈ క్రమంలో తరచూ బిర్యానీని తింటే అధికంగా బరువు పెరిగిపోతారు. వ్యాయామం లేదా శారీరక శ్రమ చేస్తే ఓకే. లేదంటే తరచూ బిర్యానీని తింటే స్థూలకాయం వస్తుంది. ఇది టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, లివర్ వ్యాధులకు కారణం అవుతుంది.

గుండె జబ్బులు వచ్చే ప్రమాదం..బిర్యానీలో కొవ్వులు అధికంగా ఉంటాయి. బిర్యానీలో అనారోగ్యకరమైన ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. వండే వారు నాణ్యత లేని నెయ్యి లేదా పామాయిల్ వంటి వాటిని వాడితే అలాంటి బిర్యానీలో కొవ్వులు ఇంకా అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌లకు కారణం అవుతుంది. బిర్యానీలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇందులో సోడియం ఉంటుంది కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో సోడియం స్థాయిలు సైతం పెరుగుతాయి. దీంతో బీపీ పెరుగుతుంది. ఇది హార్ట్ స్ట్రోక్‌లకు కారణం అవుతుంది. అలాగే కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు చేటు..బిర్యానీని అధికంగా తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి ఏర్పడుతుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గుండెలలో మంట, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. అలాగే బిర్యానీలో ఉండే మసాలాల కారణంగా కొందరికి పొట్టలో తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది విరేచనాలను కూడా కలిగిస్తుంది. బిర్యానీని తరచూ అధికంగా తినడం వల్ల జీవన శైలి సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌తోపాటు గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుందని అంటున్నారు. బిర్యానీని తింటే కొందరికి పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో పోషకాహార లోపం ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. కనుక బిర్యానీని తరచూ తినకూడదని, ఎప్పుడో ఒకసారి అయితే ఫర్వాలేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



## రామగుండం కమీషనరేట్ అధికారుల ఫోటో, పేర్లతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ళు




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల ఫోటో, పేర్లతో ఫేక్ ఫేసుబుక్, వాట్సాప్, అకౌంట్ క్రియేట్ చేసి అందరి ఫ్రెండ్ రిక్వెస్ట్ లను అక్సెప్ట్ చేసి వారిని డబ్బులు అడగడం, అధికారి ఫ్రెండ్, బంధువులు ఆర్మీ అధికారి ట్రాన్స్ఫర్ కావడం వలన ఇంటికి సంబందించిన సామాన్లు తక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది అని, పుట్టినరోజు సందర్భంగా బహుమతులు పంపించే విధంగా చాట్ చేయడం, పోలీస్ అధికారి ప్రొఫైల్ ఫోటో చూసి వారే చాట్ చేస్తున్నారో అని నమ్మి మోసపోవద్దు అని ఎవరూ కూడా అకౌంట్‌కు డబ్బులు పంపొద్దని, రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ పేట్రేగిపోతున్నారు. కొంత కాలం క్రితం దీనికి సామాన్యులే బాధితులుగా ఉండేవారు. కానీ ఇప్పుడు ప్రముఖులు, పోలీస్ అధికారుల పేరుమీద నకిలీ అకౌంట్లను తెరిచి వారే మాట్లాడుతున్నట్టు అవతల వారిని నమ్మించి డబ్బు అవసరం ఉన్నట్టు, తక్కువ ధరలో ఫర్నిచర్, ఇతర సామాన్లు పొందవచ్చు అని నమ్మించి సొత్తు కాజేచేస్తున్నారు. పోలీస్ అధికారి స్వయంగా చాట్ చేస్తున్నారనే భావన ఎదుటివారిలో కల్పిస్తున్నారు. పోలీస్ అధికారులు ఎవ్వరు కూడా తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను యాక్సెప్ట్ చేయడం, చాటింగ్ చేయడం జరగదు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రామగుండం సీపీ గారు ప్రజలను సూచించారు.

## రైతులు సంక్షేయమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది..

- **వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**
- **పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే పంపిణీ..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26/ వైరా (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంద్రం రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకి 50%తోని పచ్చిరొట్ట విత్తనాలను జీలుగులు జనుములు పిల్లి పెసర తదితర విత్తనాలను సబ్సిడీ తో రైతులకు సోదరులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్ఫడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్, నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, చార్లెస్, శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ కరుణ శ్రీ, ఏవో ముజాఖాన్ ఏఈఓ సైదులు, రైతులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో టాటా ఏసీ ఢీ కొని మహిళ మృతి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కి చెందిన పదిమల లక్ష్మీ( 54) అనే మహిళ కూరగాయలు తీసుకొని వెళుతుండగా ఖమ్మం నుంచి తల్లాడ వైపు వస్తున్న టాటా ఎసి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఢీకొనడంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. పదిమాల లక్ష్మీ కుమారుడు నాగర్జునా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కి తరలించారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.10 వేల ఆర్థిక సహాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం 33వ డివిజన్ పరిధిలోని పరశురాం నగర్ కు చెందిన దొంతరాజు అకస్మాత్తుగా పక్షవాతం బారిన పడ్డాడు. టీఎంఎస్ ట్రీట్మెంట్ తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని వైద్యులు చెప్పారు కానీ ఆ వైద్యం ఖర్చుతో కూడుకున్నది. కొంతవరకు స్థానికులు, మిత్రుల సహకారంతో చికిత్స జరుగుతుంది. ఇంకా వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను రాజుకు అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు ఆదేశించారు. ఆయన ఆదేశంతో ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులందరూ రాజు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి డివిజన్ విహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ గడ్డం ప్రశాంత్ చేతుల మీదుగా ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థానికుడు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ ఎక్కడో అమెరికాలో ఉండి కూడా రామగుండం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు చేతనైన సాయాన్ని అందిస్తున్న హరీష్ రెడ్డికి డివిజన్ తరపున, అలాగే రామగుండం నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తప్పకుండా రాజు భవిష్యత్తులో పూర్తిగా కోలుకున్న తర్వాత హరీష్ రెడ్డిని కలిసి వారి కృతజ్ఞతలు తెలియజేస్తారని, రానున్న రోజుల్లో నిరుపేదలకు ఇలాంటి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఫౌండేషన్ ముందుకెళ్లాలని, తప్పకుండా సమాజం కోసం మంచి చేసే కార్యక్రమంలో నాతో పాటు అందరం వీహెచ్ఆర్ ఫౌండేషన్ కు పూర్తి సహకారాన్ని అందిస్తామని, త్వరలో రామగుండంకు రాబోతున్న హరీష్ రెడ్డికి 33వ డివిజన్ తరఫున ముందస్తుగా స్వాగతాన్ని తెలియజేస్తున్నామని, అలాగే అభాగ్యులకు అవసరమైన సాయాన్ని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న హరీష్ రెడ్డికి స్థానికంగా ఉన్న రామగుండం వీహెచ్ఆర్ టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ముత్యాల ప్రవీణ్, రావుల నరేష్, అనిల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్, పోయిల రవితో పాటు స్థానికులు పాల్గొన్నారు.



## సాకేత్ కృష్ణ హాస్పిటల్ లో వెరికోస్ వెయిన్స్ వైద్య శిబిరం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్)

వైరాలోని తల్లాడ రోడ్ లో ఉన్న సాకేత్ కృష్ణ హాస్పిటల్ లో జూన్ 1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉబ్బిన నరాలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. జూన్ 1 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్దినం చేసుకోవాలి సూచించారు

## మే 28న జాబ్ మేళా నిర్వహణ..జిల్లా ఉపాధి అధికారి మాధవి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లోలి సెంటర్ మేనేజర్/ఈ.ఆర్.ఓ./ఎల్.పి.ఓ. సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, లిశ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లోలి బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి






### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం.సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వేంసూరు మండలం కుంచుపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు. తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేఒట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నానని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదులకు చుక్కలు చూపించిన ఆర్మీ..

- అధికారులు కల్నల్ సోఫియా, వ్యోమికా సింగ్ల..
- జవాన్లు,దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో సింధూర్ యాత్ర...
- వేలాదిగా తరలివచ్చిన బిజెపి ముఖ్య నాయకులు,జిల్లా ఆడపడుచులు..
- ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేతబట్టి మహిళా శక్తికి వందనం ,సింధూర యాత్ర పేరిట ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. భారతదేశంలో 26మంది మహిళల సిందూరాన్ని తుడిచి పైశాచిక ఆనందాన్ని పొందిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఈ దేశ నారీమణులు ,ఆర్మీ అధికారులు కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్ల రూపంలో చుక్కలు చూపించారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పేర్కొన్నారు. ర్యాలీ నీ బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి ,రాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ అరకుల సుధా, ప్రోగ్రాం కన్వీనర్ సన్నే ఉదయ్ ప్రతాప్, బండారు నరేష్, నకరికంటి వీరభద్రం ,విజయ రెడ్డి, దొడ్డ అరుణ, పమ్మి అనిత, నీరుకొండ ఉశా రాణి,శ్రీరామనేని మణి,మంద సరస్వతి, రజినీ రెడ్డి, సురేఖ,కనగంటి నాగమణి, దార్ల మల్లేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## 28న రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఏవో భాస్కర్



ఓదెల/పెద్దపల్లి మే 26 (అక్షరం న్యూస్)

ఈ నెల 28.05.2025 తేదీ మండలం లో నీ జీలకుంట గ్రామం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం లో కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు వస్తున్నారు. ఈ కార్యక్రమం లో రైతులకు వ్యవసాయం పై పలు సలహాలు సూచన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం బుధవారం రోజు ఉదయం 8.00 గం కి జీలకుంట గ్రామ పంచాయతీ దగ్గర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఓదెల మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సాగు లో సమస్యలు పరిష్కారం మరియు నూతన వ్యవసాయ పద్ధతులు విత్తనాల గురించి తెలుసుకోవాలన్నారు.

## ఆంధ్ర లో ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి

వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో, కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని, వయసు 38 సం.రాలు అరెస్టు చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సం.రాలు మరియు సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సం.రాలతో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్ టి ఆర్ జిల్లాలోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్.ఆర్.వి. ఫణిందర్ ని, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

## మోత్కుపల్లిలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం..



వికారాబాద్, మే 26,అక్షరం ప్రతినిధి:

గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మోత్కుపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కోట్ పల్లి మండలం, మోత్కుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అండర్ డ్రైనేజీ పనులను గ్రామ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా పాషా, దుర్గంచెర్వు పాండు, మల్ల నర్సింలు, ప్రమోద్ కుమార్, బాబు, శ్రీకాంత్, రాములు, ఆనంద్, రామచంద్రయ్య, మల్లయ్య, శ్రీనివాస్, మహేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బాలాజీని సన్మానించిన నూతనకల్ యువజన నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన పోలీస్ కానిస్టేబుల్ బానోతు బాలాజీని కాంగ్రెస్ పార్టీ నూతనకల్ యువజన నాయకులు సోమవారం సన్మానించారు. మల్లారం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నూతనకల్ యువజన నాయకులు వరి కొల్లి వంశీ, వీరబాబు వారు శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు.

## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా..

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు..
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 (అక్షరంన్యూస్)

విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లోఎన్ పిడిసిఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో రమేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్ధవంతంగా అమలు చేసిన ఎన్ పిడిసి ఎల్ సిఎం డి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుస్నాబాద్/సిద్దిపేట మే 26(అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1994-1995వ సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గత 30 సంవత్సరాల క్రితం వారికి పాఠాలు చెప్పిన గురువులను విద్యార్థులు సన్మానించారు. ఆటపాటలతో చిన్న నాటి మధురమైన జ్ఞాపకాలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులను గుర్తు పెట్టుకొని ఈ విధంగా గౌరవించడం ఎంతో సంతోషకరమని, అలాగే విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. మనలోఎవరికిఆపదవచ్చినాఒకరికొకరంతోడునీడగా నిలవాలని ఆకాంక్షించారు.

## అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మే 26: అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తహసీల్దార్ మోహిస్సిన్ ముస్తబ, ఎంపీడీవో శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండంలోని కంచనపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి 8 ఏళ్లు గడుస్తున్న అర్హులకు కేటాయించక పోవడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కందుకూరి మల్లేషం, పసుల డానియేల్, నాల్కపల్లి దావీదు, గొంగళ్ల వెంకటయ్య, సుదాకర్, కవిత, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్‌ఫిట్?..



- రాష్ట్రంలో 12 ఎస్సీ ఇంటర్ గురుకుల కళాశాలలు, కాంట్రాక్ట్? ఉద్యోగుల తొలగింపు దారుణం..
- జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పిడిఎస్?యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరంన్యూస్ )

పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను బ్రష్టుపట్టిస్తూ ఎస్సీ ఇంటర్? గురుకుల కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్? ఉద్యోగులను నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్ ఫిట్ అని తక్షణమే గురుకుల సెక్రటరీగా తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్?యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్? డిమాండ్? చేశారు. పిడిఎస్?యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్య, కాంట్రాక్ట్? ఉద్యోగులను తిరిగి కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ..ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారని ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులకు, కాంట్రాక్ట్? ఉద్యోగులకు అన్యాయం చేయలేదరన్నారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను, రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్? ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్? చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్?యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివికేగిసిన అక్షర స్వాప్నికుడు మునీర్ భాయ్..,



(బెల్లంపల్లి అక్షరం న్యూస్) (మే 26)

ఆయన శ్వాస, నిస్వాసలు అక్షరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే పరిచయం అక్కరలేని పేరు అక్షర స్వాప్నికుడు దివంగత మునీర్ భాయ్... నైతిక విలువలు, నిస్వర్థానికి నిలువెత్తు నిదర్శనం. మునీర్ భాయ్ తో నాకు నాలుగు దశాబ్దాల అనుబంధం జర్నలిస్ట్ గా కలిసి నడిచిన అనుభవం. విద్యార్తి దశలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై విద్యార్తి,యువజన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అప్పట్లో ఉమ్మడి రాష్ట్రం లోనే సంచలనం సృష్టించిన ఓ భూస్వామి హత్య కేసులో జైలు జీవితం కూడా అనుభవించారు. తదనంతరం సింగరేణి లో ఉద్యోగిగా చేరారు. అయినా ప్రజలకు ఏదో చేయాలనే తపన అర్థాంతరంగానే మిగిలింది. 1989బి90 వ దశకంలో అక్షరమే ఆయుధంగా నమ్మి పాత్రికేయనిగా రంగ ప్రవేశం చేశారు. పాత్రికేయుడిగా సింగరేణి కార్మికుల వేతలతో పాటు కార్మికోద్యమం, విప్ల యోధ్యమం తదితర అంశాలపై అనేక వార్త కథనాలు రాసి చైతన్య పరచడంలో సఫలీకృతం అయ్యారు. 1990 దశకంలో సింగరేణి కార్మిక క్షేత్రంలో సికాస ఉద్యమ కార్యాచరణ, ఉదృతంగా ఉన్న రోజుల్లో ఈ పాత్రికేయుడు రాయని, ఏ పత్రికల్లో రాని వార్త కథనాలు రావడం చూసిన పోలీసులు, గిట్టని నాయకులు ఏకంగా ఆయనే అసలైన నక్సలైట్ అని ముద్ర వేసిన వెన్ను చూపలేదు,అక్షర సన్యాసం చేయలేదు. సింగరేణి కార్మికుల జీవితాలపై మునీర్ భాయ్ సంధించిన " బండికింది బతుకులు" ఆంధ్రజ్యోతి ధారగాహిక సింగరేణి కార్మికక్షేత్రంలో విశేష ఆదరణ పొందింది. ఇక మలి విడత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్ట్ గా జేఏసి కన్వీనర్ గా మునీర్ భాయ్ పోరాట స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తోంది. అందుకే మునీర్ భాయ్ అక్షర స్వాప్నికుడు అయ్యాడు. మునీర్ భాయ్ అమర్ రహే.

వ్యాసకర్తజి షఫీ మహమ్మద్, సీనియర్ జర్నలిస్ట్.

# మునీర్ అన్నకు నివాళులు అర్పించిన బెల్లంపల్లి జర్నలిస్టులు...

( బెల్లంపల్లి అక్షరం న్యూస్) (మే26)


బెల్లంపల్లి, కలం యోధుడు ఉద్యమనేత సీనియర్ పాత్రికేయులు దివంగత జర్నలిస్టు మునీర్ అన్నకు బెల్లంపల్లి పాత్రికేయుల నివాళులు అర్పించారు. సోమవారం రోజు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పిం

చారు ఈ సందర్భంగా వారు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు సజ్జు షఫీ మాట్లాడుతూ మునీర్ భాయ్ పత్రికా రంగానికి విశేష సేవలు అందించడం తోపాటు కార్మిక వర్గానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన అనారోగ్యంతో మృతి చెందడం పత్రికా రంగానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం వరకు మడమతిప్పని పోరాటాలు చేసిన మహనీయుడని, పత్రికా రంగంలో సీనియర్ పాత్రికేయుడుగా రాణిస్తూ విశ్లేషణాత్మకమైన



కథనాలతో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషిని చేయడం జరిగిందని, నాలుగు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికల్లోబాధ్యతలు స్వీకరించి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలిని ప్రదర్శించి ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా నిలిచిన మునీర్ భాయ్ సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి మృతి చెందడం పత్రికా రంగానికి తీరని లోటని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనసారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ (టేకుల బస్తి)ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రమేష్,ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే,కోశాధికారి కత్తుల నవీన్,కార్యవర్గ సభ్యులు టి.శ్రావణ్, కె.రమేష్ కె.సాగర్, ఉపాధ్యక్షుడు దండబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు దాసరి శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శ...






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 26 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం సాయంత్రం ఫోన్ లో శ్రీనును పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకున్నారు.. తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విషయం ఆలస్యంగా తెలిసినందుకు రాలేకపోయానని, తల్లాడ మండల పర్యటనలో తప్పనిసరిగా కలుసుకుంటానని పేర్కొన్నారు.

## 700 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందచేసిన ఎమ్మెల్యే

- **చొప్పదండి మండలం లోని 700 మంది లబ్ధిదారులకు**
- **ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు -అందచేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి/ కరీంనగర్,మే 26 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని దాదాపు 700 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులతో కలిసి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడి చిరకాల స్వప్నమైన స్వంత ఇంటి నిర్మాణం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సహాయం అందించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.

ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చొప్పదండి నియోజకవర్గంలో గూడు లేని పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదేనని అన్నారు. గత ప్రభుత్వం లాగా ఉన్నోడికే కడుపు నింపే కార్యక్రమాలే కాకుండా ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం పేద, బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకునే చేస్తున్నామని కాబట్టి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మనందరి మంచికోరే కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉండాలన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా మండలంలో అత్యధిక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోవు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ



బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడంతో పాటు కొలిమికుంట, చొప్పదండిలో వేసిన బోర్ మోటార్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మనం సైతం దేశం కోసం అంటూ నినాదాలు






**చేస్తూ తిరంగా వైరాలో తిరంగా ర్యాలీ...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 26 /వైరా (అక్షరంన్యూస్) వైరా లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛంద సంస్థ లు అయిన లయన్స్ క్లబ్బులు వైరా లో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు తెలుపుతూ త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి జాతీయవాదుల ఆధ్వర్యంలో మన సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వైరా పట్టణంలోని పాత శివాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ మేధావులు విద్యార్థులు మహిళలు తదితరులు ఈ ర్యాలీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ బండారు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని వర్గాలకు చెందిన జాతి వాదులందరూ జాతీయ జండాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ లగడపాటి ప్రభాకర్ రావు చింతోజు నాగేశ్వరరావు ఉయ్యూరి రామకృష్ణ నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ గజ్జల మణి గజ్జల కృష్ణ షేక్ లాల అహ్మద్ జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ వైరా రూరల్ అధ్యక్షులు దోస్పాటి కళ్యాణ్ దోసపాటి కళ్యాణ్ భూక్య రమేష్ కొవ్వూరు నాగేశ్వరరావు బండారు భాస్కరరావు లక్ష్మి నరసయ్య టిడిపి నాయకులు చెరుకూరి చలపతి కిలారి సురేందర్ మన్నేపల్లి ప్రదీప్ మిట్టపల్లి రాఘవరావు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో కదిలిన ఉపాధి హామీ కూలీలు






ఓదెల/ పెద్దపల్లి మే 26(అక్షరం న్యూస్) ఇటీవల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మండలంలో పర్యటించి డి 86 కాలువ లో ఉన్న చెట్ల మరియు విపరీతమైనటువంటి వ్యర్థాలతో నిండి ఉన్న కాలువలను పరిశీలించారు అనంతరం వీలైనంతవరకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలతో డి 86 కాలువలో ఉన్న వ్యర్థాలను మరియు చెట్లను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరు అందే విధంగా చేయాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ కోయా శ్రీ హర్ష ఆదేశాలతో డి 86 కెనాల్ వెంట ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తున్నారు వానకాలం సమీపిస్తుందంటూ తరగతిన చెట్లను తొలగించి కాలువను ఆధునికరణ చేసే పనులు నిమగ్నమయ్యారు అదే అదునుగా దానికి ఉపకాల్వలు మరియు ఇంకా దాని వెంట శిధిలమైన కాలువలను కూడా ఆధునీకరణ చేయాలని రైతులు కోరుతున్నారు

# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

- మరిహరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా
- మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్



హైదరాబాద్,మే26 పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్నాకు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామను కున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

## 28న మిరాయ్ మూవీ టీజర్




హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ -ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



## శ్రేయస్ కు అన్ని ఫార్మాట్లు ఆడే సత్తా ఉంది

**శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్**

**సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం**



వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రికబజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాయ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యార్. ఐపిఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నాడు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఇటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అతను పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేడు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్" అని అన్నారు. ఐపిఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488 పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే, ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4-5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.

**ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్ ఇండియా ఆటగాళ్లు**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్/ వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, నితీష్ కుమార్ రెడ్డి, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్.

## హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించిన హైదరాబాద్

ఐపీఎల్ 2025లో భాగంగా కోల్?కతా నైట్?రైడర్స్?తో జరిగిన మ్యాచ్‌లో సన్?రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్?తో భారీ టార్గెట్?ను నిర్దేశించి బౌలింగ్?లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్?కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్? రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్?గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్?తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్?రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్?, ఇషాన్ మలింగ, హర్ష్? దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జుట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

## కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

**ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు**

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది.ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609